https://epaper.dksaardyamlochaatimpu.com




E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సారథ్యంలో
# చాటింపు
తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 17 సంచిక : 282 | ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ | శనివారం, ఆగస్టు,8, 2026 | పేజీలు : 8 వెల : రూ.1/-

## విద్యార్థి మృతి అత్యంత దురదృష్టకరం

**-ఎక్లాస్‌పూర్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక... -విద్యార్థి మృతిపై కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతి... -బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది... -బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ప్రత్యేక ఆర్థిక సహాయం అందేలా చర్యలు...**





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట మండలం ఎక్లాస్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సి. హెచ్.ప్రియాంక సందర్శించారు. ఈనెల 6న (గురువారం)ఆ పాఠశాలలో మూడో తరగతి విద్యార్థి రంజిత్ పాముకాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన దురదృష్టకర ఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి, విద్యార్థి పాముకాటుకు గురైన తరగతి గది,కిటికీలు, పాఠశాల పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థి మృతి పట్ల కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని,వారికి ప్రభుత్వం అవసరమైన మౌలిక వసతులు,విద్యా సదుపాయాలను కల్పిస్తోందని తెలిపారు. అయినప్పటికీ ఎక్లాస్ పూర్ పాఠశాలలో జరిగిన ఈ ఘటన అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. పాఠశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మరమ్మతులు, అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పాఠశాల వెనుక భాగంలో ఉన్న పొదలు,చెట్లు ,కొండ ప్రాంతాలను పూర్తిగా శుభ్రపరిచి,విద్యార్థుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎం రిలీఫ్ ఫండ్)నుంచి ప్రత్యేక ఆర్థిక సహాయం అందేలా ఇప్పటికే సంబంధిత ప్రతిపాదనలు పంపించామని,అర్హత మేరకు త్వరితగతిన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌తో సమన్వయం చేసుకొని పాఠశాలలో టాయిలెట్లు, బాత్ రూములు,భద్రతా గోడలు,ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన పరిపాలనా అనుమతుల ను(సాంక్షన్‌లు) తక్షణమే మంజూరు చేసేలా చర్యలు చేపడతామని తెలిపారు. విద్యార్థుల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న కలెక్టర్,జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సమగ్రంగా సమీక్షించి, అవసరమైన చోట మరమ్మతులు,అభివృద్ధి పనులను వెంటనే చేపట్టి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

## విద్యార్థి మృతిపై రోడ్డెక్కిన బీఆర్ఎస్ విద్యార్థులు

**- బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో డీఈవో ఆఫీస్ ముట్టడి... - అందుబాటులో లేని నారాయణపేట డిఈవో... - బాధిత విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి... - ఎక్లాస్ పూర్ పాఠశాల ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి... - బీఆర్ఎస్ విద్యార్థి విభాగం డిమాండ్... - పోలీసుల ఫోన్ ద్వారా లైన్లలోకి వచ్చిన డీఈవో... - ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన డీఈవో... - డిఈవో ఆఫీస్ పరిసరాల్లో ఉదయం నుంచి పోలీస్ బందోబస్తు... - గంటన్నర పాటు నిరసన చేపట్టిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం...**





**నారాయణపేట,(డీకే చాటింపు):** నారాయణపేట మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో మూడోవ తరగతి చదువుతున్న రంజిత్ కుమార్ అనే విద్యార్థి గురువారం మధ్యాహ్నం పాము కాటుకు గురై మృతి చెందిన సంఘటన నేపథ్యంలో శుక్రవారం గులాబీ దళం రోడ్డెక్కింది. నారాయణపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నారాయణపేట డీఈవో ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ద్విచక్ర వాహనాలపై బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి బిఆర్ఎస్ విద్యార్థి విభాగం డీఈవోతో మాట్లాడేందుకు ప్రయత్నించగా కుదరలేదు. దాంతో డీఈవో కార్యాలయానికి వెళ్లే రోడ్డుపైనే(స్థానిక ఎంపీడీవో కార్యాలయం గేటు రోడ్డుపైన) దాదాపు గంటన్నర పాటు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. డీఈవోను కలిసేందుకు ఈ విభాగం విద్యార్థులు ప్రయత్నించగా ఆ సమయం లో డీఈవో కార్యాలయంలో అందుబాటు లేకపోవడంతో నిరసనకు దిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాదాపు గంటన్నర పాటు విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టగా చివరకు పోలీసులు తమ ఫోన్ ద్వారా విద్యార్థి విభాగం నేతలకు డీఈవోతో మాట్లాడించారు.

నారాయణపేట మండలం ఎక్లాస్ పూర్ పాఠశాల తరగతి గదిలోనే రంజిత్ కుమార్ మూడోవ తరగతి విద్యార్థి విష సర్పం కాటుకు గురై మృతి చెందడం చాలా బాధాకరమని ఆ విభాగం విద్యార్థులు పేర్కొన్నారు. పాఠశాల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని,బాధిత విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు.

గతంలో ఎన్నోసార్లు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని పలు వినతి పత్రాలను సంబంధిత అధికారులకు అందజేసిన ఎలాంటి చర్యలు తీసుకోనందువల్లే ఎక్లాస్ పూర్ పాఠశాల విద్యార్థి రంజిత్ కుమార్ పాము కాటుకు గురై మృతి చెందినట్లు వారు తెలిపారు. ఆ పాఠశాల సంబంధిత ఉపాధ్యాయులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులఫోన్ ద్వారా డీఈవో హామీ ఇచ్చారు. ఈ నిర్లక్ష్య ధోరణిని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం సహించబోదని ఈ సందర్భంగా హెచ్చరించింది.

**ఉదయం నుంచి పోలీసు బందోబస్తు**

ఈ సంఘటన నేపథ్యంలో నారాయణపేట డీఈవో ఆఫీస్ పరిసరాల్లో ఉదయం నుంచి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ప్రధాన గేటు దగ్గర,జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం దగ్గర ఈ రెండు చోట్ల ప్రత్యేకంగా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ రెండు మార్గాల గుండా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి ఆందోళనకారులు వెళ్లకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. దాంతో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రోడ్డుపైనే నిరసన చేపట్టవలసి వచ్చింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కోరం శివకుమార్ రెడ్డి,కొలు నరేష్,శరత్, వినయ్ రెడ్డి,తరుణ్,సమీర్, ఇర్ఫాన్,తౌసీఫ్,లక్ష్మీనారాయ ణ,భరత్ రెడ్డి,నితీష్,రమేష్, వివిధ గ్రామాల బీఆర్ఎస్వి శ్రేణులు,ఎక్లాస్ పూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆర్.డి. మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బోనాల వేడుకలు




హనుమకొండ అబూ రాం ప్రసాద్( డీకే చాటింపు ) హనుమకొండలోని ఆర్డీ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు అధిక సంఖ్యలో సాంప్రదాయబద్ధంగా బోనాలు తయారు చేసి, సంప్రదాయ వస్త్రధారణలో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పోచమ్మకుంటలో బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పుల వాయిద్యాలు, జై మహంకాళి నినాదాలతో కళాశాల ప్రాంగణం భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య సభ్యులు డాక్టర్ సంజీవ్ రావు, సురేష్,రాంబాబు,డాక్టర్ రజనీకాంత్ మాట్లాడుతూ బోనాలు తెలంగాణ ప్రజల ఆరాధ్య పండుగ మాత్రమే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. నేటి యువత తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించాలని విద్యార్థినులకు సూచించారు. బోనాల పండుగ అనేది అమ్మవారికి కృతజ్ఞతగా బోనం స మర్పించే తెలంగాణకు ప్రత్యేకమైన సాంప్రదాయ ఉత్సవమని, ఐకమత్యం, భక్తి, సంస్కృతిని చాటిచెప్పే గొప్ప పండుగగా ప్రతి ఒక్కరూ దీనిని గౌరవించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఇంటర్ నేషనల్ కరాటే పోటీలకు మంచిర్యాల జిల్లా విద్యార్థులు....

**థాయిలాండ్ దేశం పట్టాయ లో పోటీల నిర్వహణ ... ప్రతిభ చాటిన ముగ్గురు తైక్వాండో క్రీడాకారులు...**




బెల్లంపల్లి (డీకే చాటింపు ) వరల్డ్ తైక్వాండో ఫెడరేషన్ ఆధ్వర్యంలో థాయిలాండ్ దేశం లోని పట్టాయ లో నైన్త్ హీరోస్ ఇంటరనేషనల్ ఛాంపియన్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం లోని మంచిర్యాల జిల్లా విద్యార్థులు పాల్గొన్నారని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో టెక్నికల్ కమిటీ చైర్మన్ జి వెంకటస్వామి తెలిపారు.

రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మూట శ్రీనివాస్,మాస్టర్ కురువ శ్రీహరి ట్రెజరర్ సంతోష్, ఆశీస్సులతో జిల్లా తైక్వాండో విద్యార్థులు ముగ్గురు క్రీడాకారులు పాల్గొని పలు మెడల్స్ సాధించారని అన్నారు. శుక్రవారం వారు తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టి, బెల్లంపల్లి కి చేరుకున్నారు. వారికీ పెద్దఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో సీనియర్ మాస్టర్ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ,విదేశాల్లో నారాయణపేట చేనేతకు విశేష ఆదరణ

**-చేనేత సంప్రదాయాన్ని భావితరాలకు అందించాలి... -యువత ఆధునిక మార్కెటింగ్, ఈ-కామర్స్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి... -చేనేత రంగానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ అండ... -జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పిలుపు...**




నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా అంటే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన జీఐ ట్యాగ్ కలిగిన నారాయణపేట చేనేత చీరలేనని జిల్లా కలెక్టర్ సి. హెచ్.ప్రియాంక అన్నారు. చేనేత వృత్తి జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని, ఈ గొప్ప సంప్రదాయాన్ని భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం స్టేజీలో వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాను బాధ్యతలు స్వీకరించిన అనంతరం నారాయణపేట, కోటకొండ,జాజాపూర్ తదితర ప్రాంతాల్లోని చేనేత కుటుంబాలను సందర్శించి వారి పనితీరును స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. చేనేత కార్మికుల ప్రతిభ, నైపుణ్యం అభినందనీయమని,వారు తయారు చేసిన చీరలను తాను కూడా కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. చేనేత రంగానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ అండగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం చేనేత రంగం పలు సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, నారాయణపేట చేనేత ఉత్పత్తులకు దేశ,విదేశాల్లో విశేష ఆదరణ ఉందన్నారు. ఇండోనేషియా,మలేషియా తదితర దేశాల నుంచి ఆన్‌లైన్ ద్వారా నారాయణపేట చీరలకు ఆర్డర్లు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అవకాశాలను మరింత విస్తరించేందుకు మార్కెటింగ్, ఈ-కామర్స్ వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. చేనేత కుటుంబాల యువతను గుర్తించి వెబ్‌సైట్ నిర్వహణ, ఫోటోగ్రఫీ,సోషల్ మీడియా మార్కెటింగ్,డిజిటల్ విక్రయాలపై ప్రత్యేక శిక్షణ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం హైదరాబాద్, మధురై తదితర ప్రాంతాలకు శిక్షణ కోసం పంపించే ప్రణాళికను రూపొందించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

**మహిళా సంఘాల భాగస్వామ్యంతో మార్కెటింగ్‌కు ప్రాధాన్యం**

మహిళా సంఘాల ద్వారా ఉత్తమ చేనేత ఉత్పత్తులను ఎంపిక చేసి ఆన్‌లైన్ విక్రయాలకు ప్రోత్సహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతో చేనేత కార్మికులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నారాయణపేటలో ఏర్పాటు చేసిన ఆధునిక చేనేత కేంద్రంలో మగ్గాలు,కుట్టు యంత్రాలు,డైయింగ్ యూనిట్లు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కేంద్రాన్ని త్వరలో ప్రారంభించి టెస్కో ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాల భాగస్వామ్యంతో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి చేనేత ఉత్పత్తులకు మరింత విస్తృత మార్కెట్ కల్పిస్తామని తెలిపారు. జీఐ ట్యాగ్‌తో నారాయణపేట చేనేతకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభించిందని పేర్కొంటూ, ఈవారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూకృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దేశ, విదేశాల్లో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా డిజిటల్ మార్కెటింగ్, ఈ- కామర్స్ ద్వారా విక్రయాలను విస్తరించాలని సూచించారు.

చేనేత కుటుంబాల యువతకు ప్రత్యేక శిక్షణతో పాటు మహిళా సంఘాల భాగస్వామ్యంతో మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లుతెలిపారు. చేనేతరంగ అభివృద్ధికి ప్రభుత్వంఅన్ని విధాలుగా సహకరిస్తుందని స్పష్టం చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించినవ్యాసరచన పోటీల్లో విజేతలైన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకుజిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు. అలాగే పలువురు సీనియర్ చేనేత కార్మికులను శాలువాలతో సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్ర మంలో డీఆర్‌డీఏ పీడీ వెంకట్ రాములు,మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్,వైస్ చైర్‌పర్సన్ మంజుల,చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ద్వారక్,చేనేత సహకార సంఘాల ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు,మహిళా సంఘాల సభ్యులు,చేనేత కార్మికు లు,యువత పాల్గొన్నారు



తెలంగాణ దిన పత్రిక
శనివారం, ఆగస్టు,8, 2026

# భారత్‌కు సైబర్ దాడుల ముప్పు..!

ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో దేశాల మధ్య రాజకీయ, భౌగోళిక విభేదాలు ఇక కేవలం దౌత్యం లేదా సైనిక చర్యలకే పరిమితం కావడం లేదు. సైబర్ రంగం కూడా యుద్ధభూమిగా మారింది. ప్రభుత్వాలు, సిద్ధాంతపరమైన సంస్థలు, రహస్య గ్రూపులు తమకు వ్యతిరేకంగా ఉన్న దేశాలపై సైబర్ దాడులు నిర్వహిస్తూ కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ర్యాన్సమ్ వేర్, మాల్వేర్, డేటా చౌర్యం, గూఢచర్యం వంటి పద్ధతుల ద్వారా ఆయా దేశాల భద్రతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ సవాళ్లను భారత్ కూడా తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఆర్థిక, సాంకేతిక, డిజిటల్ రంగాల్లో వేగంగా ఎదుగుతున్న భారతదేశం సైబర్ నేరగాళ్లకు ప్రధాన లక్ష్యంగా మారింది. ముఖ్యంగా సమాచార సాంకేతికం, పరిశ్రమలు, టెలికమ్యూనికేషన్, బ్యాంకింగ్, ఆర్థికసేవలు, ఔషధ రంగాలపై దాడులు పెరుగుతున్నాయి. ఈ దాడుల వెనుక పాకిస్థాన్, చైనా, ఉత్తరకొరియా వంటి దేశాలకు చెందిన హ్యాకింగ్ ముఠాలు ఎక్కువగా ఉన్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. అంతేకాకుండా రష్యాకు చెందిన కొన్ని సైబర్ నేరగాళ్ల నుంచి కూడా ముప్పు ఎదురవుతోంది. భారత ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇలు)ఇటీవలి కాలంలో ఎక్కువగా సైబర్ దాడులకు గురవుతున్నాయి. పరిమిత వనరులు, సాంకేతిక భద్రతలో లోపాల కారణంగా అవి ఈ దాడులను సమర్థంగా ఎదుర్కోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో దేశ ఆర్థిక స్థిరత్వంపై కూడా ప్రభావం పడుతోంది. ప్రపంచ వేదికపై భారత్ ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యర్థి శక్తులు కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు, నెట్‌వర్క్‌లపై మాల్వేర్ దాడులను ముమ్మరం చేస్తున్నాయి. వాటిలో ట్రోజన్ మాల్వేర్ దాడులు అత్యధికంగా నమోదవుతున్నాయి. డేటా సెక్యూరిటీ కౌన్సిల్ విడుదల చేసిన 2024 నివేదిక ప్రకారం మొత్తం మాల్వేర్ దాడుల్లో ట్రోజన్ వాటా సుమారు 43 శాతం ఉంది. అనంతరం ఇన్‌ఫెక్టర్లు, వార‌మ్స్ వంటి మాల్వేర్ రకాలు చోటు దక్కించుకున్నాయి. గత ఏడాది రాష్ట్రాలవారీగా పరిశీలిస్తే తెలంగాణ అత్యధిక మాల్వేర్ దాడులను ఎదుర్కొంది. ఆ తర్వాత తమిళనాడు, ఢిల్లీ ఉన్నాయి. నగరాలపరంగా సూరత్ మొదటి స్థానంలో ఉండగా, బెంగళూరు, హైదరాబాద్ తదుపరి స్థానాల్లో నిలిచాయి. ఇండోనేషియాకు చెందిన హ్యాకింగ్ గ్రూపులు, అలాగే బంగ్లాదేశ్‌కు చెందిన హ్యాక్టివిస్ట్ సంస్థలనుంచి కూడా భారత్‌పై సైబర్ దాడులు పెరుగుతున్నాయి. ఇజ్రాయెల్– హమాస్, ఇజ్రాయెల్ –ఇరాన్ ఘర్షణల అనంతరం రాజకీయ ఉద్దేశాలతో జరిగే సైబర్ దాడుల సంఖ్య కూడా అధికమైంది. వీటిలో ప్రభుత్వ ప్రోత్సాహం పొందిన గ్రూపులు, హ్యాక్టివిస్ట్ సంస్థలు భాగస్వాములవుతున్నాయి. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ అనంతరం సైబర్ రంగంలో ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత ప్రభుత్వ వెబ్‌సైట్ల రూపురేఖలను మార్చే ప్రయత్నాలు, మాల్వేర్ చొప్పించే దాడులు అధికమయ్యాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత కీలక మౌలిక వసతులు, ఆర్థిక సంస్థలు లక్ష్యంగా మారే అవకాశం ఉందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ హెచ్చరించాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌పై లక్షల సంఖ్యలో సైబర్ దాడి ప్రయత్నాలు నమోదయ్యాయి. ర్యాన్సమ్ వేర్, మాల్వేర్, డేటా చౌర్యం, గూఢచర్యం వంటి పద్ధతుల ద్వారా ఆయా దేశాల భద్రతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ సవాళ్లను భారత్ కూడా తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఆర్థిక, సాంకేతిక, డిజిటల్ రంగాల్లో వేగంగా ఎదుగుతున్న భారతదేశం సైబర్ నేరగాళ్లకు ప్రధాన లక్ష్యంగా మారింది. ముఖ్యంగా సమాచార సాంకేతికం, పరిశ్రమలు, టెలికమ్యూనికేషన్, బ్యాంకింగ్, ఆర్థికసేవలు, ఔషధ రంగాలపై దాడులు పెరుగుతున్నాయి. ఈ దాడుల వెనుక పాకిస్థాన్, చైనా, ఉత్తరకొరియా వంటి దేశాలకు చెందిన హ్యాకింగ్ ముఠాలు ఎక్కువగా ఉన్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. అంతేకాకుండా రష్యాకు చెందిన కొన్ని సైబర్ నేరగాళ్ల నుంచి కూడా ముప్పు ఎదురవుతోంది.

విలేకరులు కావలెను
రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన
డీకే సారథ్యంలో చాటింపు
తెలంగాణ దినపత్రిక
డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.
సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386297837

## పూర్వ ప్రాథమిక విద్య: బాల్యాన్ని తీర్చిదిద్దే విధానమా?

# భవిష్యత్తును నిర్మించే బాధ్యతా?



### అక్షరాలు, అంకెల బోధనను దాటి ఆలోచన, సృజనాత్మకత, సంభాషణ, సామాజిక విలువలకు పునాది వేయాల్సిన సమయం



ఒక చిన్నారి చేతిలో పెన్సిల్ పెట్టి అక్షరాలు దిద్దించడం విద్యకు ఆరంభం కావచ్చు. కానీ అదే విద్యకు అంతిమ లక్ష్యమైతే మాత్రం అది బాల్యాన్ని పరిమితం చేసినట్టే. మూడు, నాలుగు సంవత్సరాల వయసులోనే పుస్తకాలు, వర్క్‌షీట్లు, హోంవర్క్, పరీక్షల ఒత్తిడితో పిల్లల సహజమైన ఆట, ఊహాశక్తి, ప్రశ్నించే స్వభావం, స్వేచ్ఛాయుత అభ్యాసాన్ని కుదించడం సమాజ భవిష్యత్తుకు మేలు చేయదు.

పూర్వ ప్రాథమిక విద్య అనేది ప్రాథమిక పాఠశాలకు పిల్లలను సిద్ధం చేసే దశ మాత్రమే కాదు; ఒక వ్యక్తి ఆలోచనా విధానానికి, ప్రవర్తనకు, వ్యక్తిత్వానికి, సామాజిక చైతన్యానికి పునాది వేసే అత్యంత కీలక దశ.

అందుకే నేటి ఆధునిక యుగంలో పూర్వ ప్రాథమిక విద్యను మనం పునర్నిర్వచించాల్సిన అవసరం ఉంది.??బాల్యం మారుతోంది... విద్యా దృక్పథం మారిందా?

ఇరవై ఏళ్ల క్రితం చిన్నారి ప్రపంచం కుటుంబం, పాఠశాల, ఆటస్థలం చుట్టూ తిరిగేది. నేడు అదే చిన్నారి ప్రపంచంలో స్మార్ట్‌ఫోన్, టాబ్లెట్, యూట్యూబ్, డిజిటల్ గేమ్స్, కృత్రిమ మేధస్సు వంటి సాంకేతిక అంశాలు చాలా చిన్న వయసులోనే ప్రవేశించాయి.

సాంకేతిక పరిజ్ఞానం తప్పు కాదు. కానీ సాంకేతికత పిల్లల సహజ అనుభవాలకు ప్రత్యామ్నాయంగా మారడం మాత్రం ఆందోళన కలిగించే విషయం.

పువ్వు గురించి వీడియో చూడటం ఒక అనుభవం. కానీ నిజమైన పువ్వును చేతిలోకి తీసుకుని దాని రంగును, ఆకారాన్ని, వాసనను గమనించడం మరో స్థాయి అనుభవం.

అందుకే ఆధునిక విద్య అంటే కేవలం Smart Classroom కాదు.
ూఖ్మీతీ ూఖ్మీతీఅఱఅస్త్ర కావాలి.??అక్షరాలు దిద్దించడం కాదు... ఆలోచనలకు పునాది వేయాలి

పూర్వ ప్రాథమిక విద్యలో పిల్లలకు ూ, B, జలు, అంకెలు నేర్పడం అవసరమే. కానీ వాటిని కేవలం కంఠస్థం చేయించడం సరిపోదు.

ఒక చిన్నారికి "ఇది ఎరుపు రంగు" అని చెప్పడం కంటే---
"మన తరగతి గదిలో ఎరుపు రంగులో ఉన్న మూడు వస్తువులు కనుక్కో" అని చెప్పడం ద్వారా పరిశీలన, గుర్తింపు, భాష, ఆలోచన వంటి అనేక నైపుణ్యాలు ఒకేసారి అభివృద్ధి చెందుతాయి.

Activity-Based Learning.

చూసి -- తాకి -- ఆడి -- ఆలోచించి -- మాట్లాడి -- చేసి -- నేర్చుకోవడం పూర్వ ప్రాథమిక విద్యకు సహజమైన మార్గం.??ఆటను కాలక్షేపంగా చూసే ధోరణి మారాలి

"పిల్లాడు ఆడుకుంటున్నాడు... చదవడం లేదు" అనే భావనను మార్చాల్సిన సమయం వచ్చింది.

బ్లాక్స్‌తో ఇల్లు నిర్మించే పిల్లవాడు నిర్మాణ భావనను నేర్చుకుంటున్నాడు.
పజిల్ పూర్తి చేసే పిల్లవాడు సమస్య పరిష్కారాన్ని నేర్చుకుంటున్నాడు.
ఇతర పిల్లలతో కలిసి ఆట ఆడే పిల్లవాడు సహకారం, పంచుకోవడం, ఎదుటివారి భావాలను గౌరవించడం నేర్చుకుంటున్నాడు.

అందుకే పూర్వ ప్రాథమిక విద్యలో ఆటకు ఇచ్చే సమయం చదువుకు వ్యతిరేకం కాదు; అదే చదువులో ఒక భాగం.

ఆటను ఆపి చదువు చెప్పడం కాదు... ఆటలోనే చదువును అందించాలి.??చెప్పే తరగతి గది నుంచి... చేసే తరగతి గదికి

మన సాంప్రదాయ బోధనా పద్ధతిలో ఉపాధ్యాయుడు చెబుతాడు, పిల్లలు వింటారు, తిరిగి చెబుతారు.

ఆధునిక విద్యలో మాత్రం---
ుఖ్మెష్ట్రవతీ ? Question ? Child ? Explore ? Think ? Do ? Explain
అనే విధానం అవసరం.

ఉపాధ్యాయుడు సమాధానం చెప్పే వ్యక్తి మాత్రమే కాకుండా, పిల్లవాడిలో సమాధానం వెతికే ఆసక్తిని కలిగించే మార్గదర్శిగా మారాలి.

"ఇది ఏమిటి?" అనే ప్రశ్నతో పాటు---
"ఎందుకు?""ఎలా?"
"ఇంకా వేరే విధంగా చేయగలమా?"
అనే ప్రశ్నలు తరగతి గదిలో వినిపించాలి??"ఎందుకు?" అని అడిగే పిల్లలే రేపటి ఆలోచనాపరులు

పిల్లల ప్రశ్నలు కొన్నిసార్లు పెద్దలకు చికాకుగా అనిపించవచ్చు.
"ఆకాశం నీలంగా ఎందుకు ఉంది?"
"చంద్రుడు మనతో ఎందుకు వస్తున్నాడు?"
"చెట్టు ఎలా పెరుగుతుంది?"
"వర్షం ఎక్కడి నుంచి వస్తుంది?"
ఇలాంటి ప్రశ్నలను ఆపకూడదు.

ప్రశ్నించే పిల్లవాడు సమస్య కాదు; ప్రశ్నించకుండా ఉండే పిల్లవాడే భవిష్యత్తుకు సమస్య.పాఠశాలలు పిల్లల ప్రశ్నలను ప్రోత్సహించే సంస్కృతిని పెంచాలి.??కథలు వినే బాల్యం నుంచి... కథలు సృష్టించే బాల్యానికి

కథలు పూర్వ ప్రాథమిక విద్యలో అద్భుతమైన బోధనా సాధనం.
కానీ కథ చెప్పి "ఎవరు ఉన్నారు?" అని మాత్రమే అడగడం కాకుండా--
"నువ్వు ఆ పాత్ర అయితే ఏం చేసేవాడివి?"
అని అడిగితే ఊహాశక్తి పెరుగుతుంది.
పిల్లలతో కథను కొనసాగించమని అడిగితే సృజనాత్మకత పెరుగుతుంది.
కథకు చిత్రాలు వేయమంటే కళా నైపుణ్యం పెరుగుతుంది.
కథను వఖుఖ్ చేయిస్తే భాష, శరీర భాష, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి.
అంటే ఒక కథ---అనేక అభ్యాస అవకాశాలు.??మాంటిస్సోరి నుంచి ూజువీ వరకు... సంప్రదాయం--ఆధునికత సమన్వయం

ఆధునిక విద్య అంటే పాత విధానాలను పూర్తిగా తిరస్కరించడం కాదు.
Montessori విధానంలోని Practical Life, Sensorial Learning, Independent Learning వంటి అంశాలు నేటికీ ప్రాధాన్యమైనవే.
అదే సమయంలో STEM ఆధారిత అనుభవాలను కూడా చిన్నారులకు పరిచయం చేయవచ్చు.
విత్తనం నాటి మొక్క పెరుగుదలను గమనించడం Science.
బ్లాక్స్‌తో వంతెన నిర్మించడం Engineering.
వస్తువులను లెక్కించడం Mathematics.
డిజిటల్ పిక్చర్ లేదా ఇంటరాక్టివ్ కంటెంట్
ఉపయోగించడం Technology.
ఈ సమన్వయమే ఆధునిక పూర్వ ప్రాథమిక విద్యకు బలం.??భాషను బోధించడం కాదు... భాషలో జీవించడం

English Hû]Î+#á&†"¿ì Grammar పుస్తకం ముందు పెట్టి నియమాలు చెప్పాల్సిన అవసరం పూర్వ ప్రాథమిక దశలో లేదు.
»»Good morning
»»May I drink water?
»»Can you help me?
»»I have completed my work.
వంటి చిన్న వాక్యాలను రోజువారీ classroom communicationలో ఉపయోగించడం ద్వారా భాష సహజంగా అలవడుతుంది.
అదే సమయంలో మాతృభాషను నిర్లక్ష్యం చేయడం ఆధునికత కాదు.
మాతృభాష ఆలోచనకు పునాది; ఇతర భాషలు ప్రపంచంతో సంభాషించడానికి వారధులు.కాబట్టి బహుభాషా పరిజ్ఞానాన్ని భయంగా కాకుండా అవకాశంగా చూడాలి.మార్కుల మోజు నుంచి నైపుణ్యాల వైపుమూడు, నాలుగు సంవత్సరాల పిల్లల ప్రతిభను మార్కులతో కొలవడం ఎంతవరకు సమంజసం?పిల్లవాడు ఎంత బాగా మాట్లాడుతున్నాడు?
ఎంత చురుకుగా పరిశీలిస్తున్నాడు?
సమస్యను ఎలా పరిష్కరిస్తున్నాడు?
ఇతరులతో ఎలా మెలుగుతున్నాడు?
తన పనిని తానే చేసుకోగలుగుతున్నాడా?
తన భావాలను వ్యక్తపరచగలుగుతున్నాడా?
ఇవి కూడా విద్యా ఫలితాలే.
అందుకే పూర్వ ప్రాథమిక దశలో మ్ఖుతీఎం కంటే Milestones, Exams కంటే Observationకు ప్రాధాన్యత ఇవ్వాలి.??తల్లిదండ్రులు ఫీజు చెల్లించే వారు కాదు... విద్యా భాగస్వాములు

పాఠశాల ఎంత మంచి విధానాన్ని అవలంబించినా ఇంటి వాతావరణం సహకరించకపోతే ఫలితాలు పరిమితంగానే ఉంటాయి.
పిల్లలతో రోజూ మాట్లాడటం, కథలు చదవడం, కలిసి ఆడటం, ప్రశ్నలకు ఓపికగా సమాధానం చెప్పడం, చిన్న పనులను స్వయంగా చేయనివ్వడం---ఇవన్నీ విద్యలో భాగమే.
Homework ¿£+fñ Home Interaction ముఖ్యమైన దశ ఇది.
పిల్లలను ఇతర పిల్లలతో పోల్చకుండా వారి వ్యక్తిగత అభివృద్ధిని గుర్తించడం తల్లిదండ్రుల బాధ్యత.??మొబైల్ చేతిలోకి వచ్చిన బాల్యం... పాఠశాల ఏం చేయాలి?
పిల్లలను సాంకేతికత నుంచి పూర్తిగా దూరం చేయడం వాస్తవిక పరిష్కారం కాదు. కానీ ఓఎతీవవఅను babysitterగా ఉపయోగించడం కూడా సరైన పద్ధతి కాదు.
TechnologyqT---
చూపించడానికి, వివరించడానికి, అన్వేషించడానికి
ఉపయోగించాలి.
కానీ పిల్లలను---
చేయడానికి, మాట్లాడడానికి, ఆడడానికి, పరిశీలించడానికి
ప్రత్యక్ష అనుభవాల్లోకి తీసుకురావాలి.
Real Experience First -- Digital Experience Next
ఇదే సాంకేతిక వినియోగానికి సరైన దిశ.??ఉపాధ్యాయుడు మారితేనే తరగతి గది మారుతుందిఆధునిక పూర్వ ప్రాథమిక ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకం చదివే వ్యక్తి కాదు.
ఆయన---
Teacher + Facilitator + Observer +
Storyteller + Guide + Motivator.
పిల్లవాడు తప్పు సమాధానం చెప్పినప్పుడు "ఔతీశీఅస్త్ర" అని ముగించకుండా–
"మరోసారి ఆలోచిద్దాం."
అని చెప్పే వాతావరణం అవసరం.
పిల్లలలో భయాన్ని కాకుండా నేర్చుకోవాలనే ఆసక్తిని పెంచడం ఉపాధ్యాయుడి ప్రధాన బాధ్యత.??పాఠశాలలు ఏం చేయాలి?
పాఠశాలలు తమ ప్రీ-ప్రైమరీ విభాగాన్ని "చిన్న తరగతి"గా కాకుండా ప్రత్యేక విద్యా దశగా చూడాలి.
ప్రతి పాఠశాలలో---
Play-Based Learning
Montessori Activities
Storytelling
Phonics
Spoken Language
STEM Exploration
Art & Music
Outdoor Learning
Life Skills
Continuous Assessmentకు తగిన ప్రాధాన్యత ఉండాలి.ఏం చేయాలి? -- పది అంశాల కార్యాచరణ ప్రణాళిక

1. ఆట ఆధారిత విద్యను తప్పనిసరి చేయాలిప్రతి రోజు structured play మరియు free playకు సమయం కేటాయించాలి.
2. Activity-Based Learning అమలు చేయాలి
ప్రతి conceptÅ£" ¿£údŸ+ ÿ¿£ practical activity ఉండాలి.
3. ప్రశ్నించే సంస్కృతిని పెంచాలి


పిల్లల "ఎందుకు?" ప్రశ్నలను ప్రోత్సహించాలి.
4. Phonics + Communicationకు ప్రాధాన్యత
Reading foundationతో పాటు రోజువారీ ఙశీఅజవతీ్ఝఅశీఅను అభివృద్ధి చేయాలి.
5. Montessori + STEM సమన్వయంస్వతంత్ర అభ్యాసంతో పాటు exploration, experimentationకు అవకాశం ఇవ్వాలి.
6. Written Examsను తగ్గించాలిObservation, Portfolio, Skill Assessmeñ ఆధారంగా పిల్లల అభివృద్ధిని నమోదు చేయాలి.
7. ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ
ప్రతి నెల Teacher Development Programme నిర్వహించాలి.
8. తల్లిదండ్రులను విద్యా భాగస్వాములుగా మార్చాలి
Parent Orientation, Home Activities, Reading Together వంటి కార్యక్రమాలు నిర్వహించాలి.
9. Technologyను నియంత్రితంగా ఉపయోగించాలిDigital learningను ప్రత్యక్ష అనుభవానికి ప్రత్యామ్నాయంగా కాకుండా సహాయక సాధనంగా చూడాలి.
10. Life Skills + Valuesకు ప్రాధాన్యతSharing, Caring, Independence, Respect, Teamwork, Nature ఝతీవ వంటి విలువలను చిన్నప్పటి నుంచే పెంపొందించాలి.??బాల్యాన్ని కాపాడుతూ భవిష్యత్తును నిర్మించే విద్య కావాలిమన పిల్లలను కేవలం పరీక్షలకు సిద్ధం చేస్తే మంచి పరీక్షా ఫలితాలు రావచ్చు. కానీ వారిని జీవితానికి సిద్ధం చేస్తే మంచి సమాజం నిర్మించవచ్చు.కాబట్టి పూర్వ ప్రాథమిక విద్యను చిన్నపాటి విద్యగా చూడటం మానాలి.ఇది చిన్నారి జీవితంలోని అత్యంత కీలకమైన దశ.ఇక్కడ వేసే పునాది బలంగా ఉంటేనే తరువాతి విద్యా భవనం బలంగా ఉంటుంది.

మన లక్ష్యం---
అక్షరాలు తెలిసిన పిల్లలు మాత్రమే కాదు...ఆలోచించే పిల్లలు కావాలి. సమాధానాలు చెప్పే పిల్లలు మాత్రమే కాదు...సరైన ప్రశ్నలు అడిగే పిల్లలు కావాలి. మార్కులు సాధించే పిల్లలు మాత్రమే కాదు...మానవీయ విలువలు కలిగిన పిల్లలు కావాలి. పాఠశాలకు సిద్ధమయ్యే పిల్లలు మాత్రమే కాదు...జీవితానికి సిద్ధమయ్యే పిల్లలు కావాలి. అదే నిజమైన ఆధునిక పూర్వ ప్రాథమిక విద్య.
"ఆటతో అభ్యాసం...
అనుభవంతో అవగాహన...ప్రశ్నలతో ఆలోచన...సంభాషణతో ఆత్మవిశ్వాసం...విలువలతో వ్యక్తిత్వం---ఇదే భవిష్యత్తు పూర్వ ప్రాథమిక విద్య."

**-- సదాశ్రీ శ్రీమంతుల**

# మాజీ ఎమ్మెల్యే పెద్ది కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

జనగామ/స్టేషన్ ఘనపూర్ ఆగస్టు 8 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి పసునూరి దేవేందర్ తెలంగాణ ఉద్యమ నేత,బీఆర్ఎస్ నాయకుడు,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్ర పటానికి జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా నివాళులు అర్పించారు.శుక్రవారం నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య స్వప్నతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర వెలకట్టలేనిదని అన్నారు.పెద్ది సుదర్శన్ రెడ్డితో ఉన్న తన అనుబంధాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గుర్తు చేసుకున్నారు.ఇంత చిన్న వయసులోనే తమ్ముడు లాంటి పెద్ది సుదర్శన్ రెడ్డిని కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.పెద్ది లేని లోటు పుడ్చలేనిదని ఇలాంటి కష్ట సమయంలోనే మనోధైర్యంతో ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యేతో పాటు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చమురు ఉత్పత్తి పెంపు స్వల్పంగానే..!



ఆగస్టులో ముడిచమురు ఉత్పత్తిని స్వల్పంగా పెంచేందుకు చమురు అధికంగా ఎగుమతి చేసే ఒపెక్+ దేశాలు అంగీకరించాయి. వచ్చే నెలలో తమ రోజువారీ ఉత్పత్తిని అదనంగా 1,88,000 బ్యారెళ్ల మేర పెంచాలని సౌదీ అరేబియా, రష్యా నేతృత్వంలో సమావేశమైన 7 ప్రధాన దేశాలు నిర్ణయించాయి. కొన్ని సంవత్సరాల క్రితం విధించుకున్న ఉత్పత్తి కోతలను పూర్తిగా ఎత్తివేయాలనే ఒపెక్+ ప్రణాళికలో భాగంగానే తాజా నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒపెక్+ తమ కోటాను రోజుకు 9,40,000 బ్యారెళ్ల మేర పెంచాయి. ప్రపంచ చమురు డిమాండ్‌లో ఇది 1 శాతానికి సమానం. 2023లో ధరలను స్థిరంగా ఉంచడం కోసం ఉత్పత్తి కోతలను చేపట్టగా, గిరాకీ పెరిగాక.. ఉత్పత్తి పెంచుతూ వస్తున్నారు. సెప్టెంబరులో మరోసారి పెంపుతో ఉత్పత్తి కొవిడ్ ముందుస్థాయికి చేరుతుంది. అమెరికా– ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందం విజయవంతంగా కొనసాగితే, రాబోయే రోజుల్లో మార్కెట్‌లోకి మరింత చమురు సరఫరా అందుబాటులోకి రానుంది. పశ్చిమాసియా యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధి మూతపడటంతో, గల్ఫ్ దేశాలు చమురు ఉత్పత్తిని, ఎగుమతులను పెంచలేకపోయాయి. దీంతో మార్చి నుంచి కోటా పెంపు నిర్ణయాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. ఇప్పుడు హర్మూజ్‌లో రవాణా ప్రారంభమైనందున, ఆసియా దేశాల్లో చమురు నిల్వలు పెరిగాయి. ఫలితంగా యుద్ధ సమయంలో పెరిగిన చమురు ధరలు, మళ్లీ పాత స్థాయికి దిగివచ్చాయి. ప్రస్తుత పరిస్థితుల్లో చమురు కొనే ఖాతాదారులను ఆకర్షించడం కోసం, ఒపెక్ దేశాల మధ్య అంతర్గత పోటీ మొదలయ్యే అవకాశం ఉంది.

కొన్ని సంవత్సరాల క్రితం విధించుకున్న ఉత్పత్తి కోతలను పూర్తిగా ఎత్తివేయాలనే ఒపెక్+ ప్రణాళికలో భాగంగానే తాజా నిర్ణయం తీసుకున్నారు.

## టాటా స్టీల్ రూ.20,000 కోట్ల పెట్టుబడులు




టాటాస్టీల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026–27)లో సుమారు రూ.20,000 కోట్ల పెట్టుబడులు పెట్టాలని యోచిస్తోంది. ఇందులో 60% దేశీయ వ్యాపార కార్యకలాపాలకు వినియోగించనుంది. 2025–26లో సంస్థ వెచ్చించిన రూ.14,559 కోట్ల మూలధన వ్యయం కంటే ఇది సుమారు 38% అధికమని టాటా స్టీల్ సీఈఓ, ఎండీ టీవీ నరేంద్రన్, కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ముఖ్య ఆర్థిక అధికారి (సీఎఫ్ఓ) కౌశిక్ ఛటర్జీ వెల్లడించారు.

టాటా స్టీల్ వార్షికంగా 36 మిలియన్ టన్నులకు (ఎంటీపీఏ) పైగా ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. మనదేశంలో 27.35 మిలియన్ టన్నులు (ఎంటీ), నెదర్లాండ్స్‌లో 7 ఎంటీ, థాయ్‌లాండ్‌లో 1.7 ఎంటీ కేంద్రాలున్నాయి. పరివర్తన దశలో ఉన్న యూకేలోని 3.2 ఎంటీ ఇందులో కలపలేదు. దీర్ఘకాలంలో తమ సామర్థ్యాన్ని 50 ఎంటీలకు పైగా పెంచుకోవాలన్నది కంపెనీ లక్ష్యం.

మన దేశంలో 12 ఎంటీలకు పైగా సామర్థ్యాన్ని అదనంగా చేర్చడానికి కంపెనీ ప్రణాళికలు రూపొందించింది. మన దేశంలో కంపెనీకి జంషెడ్‌పూర్‌లో 11 ఎంటీపీఏ సామర్థ్యం కలిగిన ఉక్కు ప్లాంట్లు ఉన్నాయి. జార్ఖండ్‌లోని గమ్హరియాలో 1 ఎంటీపీఏ సామర్థ్యం గల ప్లాంటు ఉంది. ఒడిశాలోని కళింగనగర్‌లో కంపెనీకి 9 ఎంటీపీఏ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. ఇందులో దివాలా పరిష్కార ప్రక్రియ ద్వారా స్వాధీనం చేసుకున్న నీలాచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఎన్ఐఎన్ఎల్) కూడా భాగంగా ఉంది. ఒడిశాలోని మెరమండలిలో 5.6 ఎంటీపీఏ సామర్థ్యం కలిగిన ప్లాంటును కూడా టాటా స్టీల్ నిర్వహిస్తోంది.

## ఏపీలో ప్రీమియర్ ఎనర్జీస్ రూ.6,000 కోట్ల పెట్టుబడులు




సోలార్ ప్యానెళ్ల తయారీ సంస్థ ప్రీమియర్ ఎనర్జీస్ భారీ పెట్టుబడుల ప్రణాళికను ప్రకటించింది. ఇంగాట్, వేఫర్ సామర్థ్యాలను పెంచేందుకు మూడేళ్లలో తిరుపతి సమీపంలో రూ.6,000 కోట్లతో ప్లాంటు పెట్టనున్నట్లు కంపెనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (సీబీఓ) విజయ్ రుస్తాగీ వెల్లడించారు. కంపెనీ రూ.12,500 కోట్ల మూలధన వ్యయాల ప్రణాళికలో ఇది భాగమని స్పష్టం చేశారు. సోలార్ సెల్, మాడ్యూల్ సామర్థ్యాన్ని రెండింతలు కంటే ఎక్కువగా పెంచి వరుసగా 10.6 గిగావాట్, 11.1 గిగావాట్‌కు చేర్చనుంది. దీంతో పాటు ఇన్వర్టర్లు, బ్యాటరీలు, ట్రాన్స్‌ఫార్మర్ల తయారీ వంటి కొత్త రంగాల్లోకి అడుగుపెట్టనుంది. ఆంధ్రప్రదేశ్‌లో 200 ఎకరాలు కేటాయింపు: ప్రీమియర్ ఎనర్జీస్ ఇంగాట్, వేఫర్ ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తిరుపతి నుంచి 45 నిమిషాల దూరంలో ఉన్న నాయుడుపేటలో 200 ఎకరాల భూమిని ఈ ప్రాజెక్టు కోసం కేటాయించింది. నాయుడుపేట ప్లాంట్‌లో 10 గిగావాట్ ఇంగాట్, 10 గిగావాట్ వేఫర్ ఉత్పత్తి సామర్థ్యాలను కంపెనీ ఏర్పాటు చేయనుంది.

ఈ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ ప్లాంట్ అందుబాటులోకి వస్తే, ఇంగాట్ స్థాయి నుంచి ప్యానెల్ వరకు అన్నింటినీ ఒకే చోట తయారుచేసే.. సమగ్ర సోలార్ కంపెనీగా ప్రీమియర్ ఎనర్జీస్ అవతరిస్తుంది. ప్రస్తుతం ప్రీమియం ఎనర్జీస్ సంస్థ హైదరాబాద్ పరిసరాల్లో ఉన్న ప్లాంట్ల ద్వారా ఏటా 3.6 గిగావాట్ సెల్స్, 11.1 గిగావాట్ మాడ్యూల్స్ ఉత్పత్తి చేస్తోంది.

## పన్ను చెల్లింపుదారులు డబుల్ రిటర్న్స్ ఫైల్ చేయాలా?




ఆదాయపు పన్ను చట్టం, 2025 అమలులోకి రానుండటంతో పన్ను చెల్లింపుదారుల్లో ఒక సందేహం ఎక్కువగా వినిపిస్తోంది. ముఖ్యంగా ఏప్రిల్ 1, 2026 నుంచి పాత 'అసెస్‌మెంట్ ఇయర్' స్థానంలో కొత్తగా 'టాక్స్ ఇయర్' విధానం రావడంతో, ఒకే ఆర్థిక సంవత్సరానికి రెండు సార్లు ఐటీ రిటర్న్ ఫైల్ చేయాలేమోనని చాలామంది ఆందోళన చెందుతున్నారు. అయితే, ఈ గందరగోళానికి ఆదాయపు పన్ను శాఖ తెరదించింది. ఒకే ఆదాయానికి రెండు రిటర్నులు దాఖలు చేయాల్సిన అవసరం అస్సలు లేదని స్పష్టం చేసింది. చట్టం మారినా, పదాలు మారినా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మీరు సంపాదించిన ఆదాయానికి ఎప్పటిలాగే ఒకే ఒక్క రిటర్న్ దాఖలు చేస్తే సరిపోతుందని ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారులకు ఊరటనిచ్చింది. మనం ఈ ఏడాది (2025, 1 ఏప్రిల్ నుంచి 2026, 31 మార్చి మధ్య) సంపాదించిన ఆదాయాన్ని ఫైల్ చేయడానికి పాత పద్ధతినే అనుసరించాలి.

సాధారణంగా మనం వాడే ఐటీఆర్–1 నుంచి ఐటీఆర్–7 వరకు ఉండే ఫారాలే ఈ–ఫైలింగ్ పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయి. పన్ను చెల్లింపుదారులు కేవలం 'అసెస్‌మెంట్ ఇయర్ 2026–27'ని ఎంచుకుని, పాత 1961 చట్టం నిబంధనల ప్రకారమే తమ ఐటీ రిటర్న్ దాఖలు చేయాలి. ఆడిట్ అవసరం లేని సాధారణ పన్ను చెల్లింపుదారులకు ఎప్పటిలాగే 2026, జూలై 31 గడువు తేదీగా ఉంటుంది. మరి కొత్త చట్టం ఎప్పటి నుండి వర్తిస్తుందంటే..

2026, ఏప్రిల్ 1 నుండి మీరు సంపాదించే ఆదాయానికి 'టాక్స్ ఇయర్ 2026–27' కింద కొత్త చట్టం ప్రకారం 2027లో మాత్రమే రిటర్న్ ఫైల్ చేయాల్సి ఉంటుంది.

సాధారణంగా మనం వాడే ఐటీఆర్–1 నుంచి ఐటీఆర్–7 వరకు ఉండే ఫారాలే ఈ–ఫైలింగ్ పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయి. రెండు చట్టాల మధ్య మార్పు జరుగుతున్న కాలంలో (ట్రాన్సిషన్ పీరియడ్) ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ–ఫైలింగ్ పోర్టల్ రెండు విధానాలకు సపోర్ట్ చేస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఒకవేళ గడువు తేదీ లోపు ఐటీ రిటర్న్ ఫైల్ చేయకపోతే పడే 'ఆలస్యపు రుసుము' విషయంలోనూ ఐటీ శాఖ స్పష్టత ఇచ్చింది. ఒకే ఆర్థిక సంవత్సరానికి రెండు సార్లు ఐటీ రిటర్న్ ఫైల్ చేయాలేమోనని చాలామంది ఆందోళన చెందుతున్నారు. అయితే, ఈ గందరగోళానికి ఆదాయపు పన్ను శాఖ తెరదించింది. ఒకే ఆదాయానికి రెండు రిటర్నులు దాఖలు చేయాల్సిన అవసరం అస్సలు లేదని స్పష్టం చేసింది.

చట్టం మారినా, పదాలు మారినా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మీరు సంపాదించిన ఆదాయానికి ఎప్పటిలాగే ఒకే ఒక్క రిటర్న్ దాఖలు చేస్తే సరిపోతుందని ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారులకు ఊరటనిచ్చింది. ప్రస్తుత ఫైలింగ్ సీజన్ (2026–27)కి సంబంధించి గడువు దాటితే పాత చట్టంలోని సెక్షన్ 234ఎఫ్ నిబంధనలే వర్తిస్తాయి. అయితే, భవిష్యత్తులో కొత్త చట్టం (టాక్స్ ఇయర్ 2026–27, ఆ తర్వాత) కింద రిటర్న్ ఆలస్యమైతే సెక్షన్ 428 ప్రకారం జరిమానా విధిస్తారు. దీని ప్రకారం వార్షిక ఆదాయం రూ. 5 లక్షల లోపు ఉంటే రూ. 1,000, అంతకంటే ఎక్కువ ఆదాయం ఉంటే రూ. 5,000 లేట్ ఫీజు కట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతానికైతే పన్ను చెల్లింపుదారులు ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా, పాత పద్ధతిలోనే 'అసెస్‌మెంట్ ఇయర్ 2026–27' కింద ఒకే ఒక రిటర్న్ ఫైల్ చేయడంపై దృష్టి పెడితే సరిపోతుంది.

## బంగారం కొనే ముందు ఇది తెలుసుకోండి...



బంగారు కొనేటప్పుడు చాలా మంది మనసులో మెదిలే మొదటి ప్రశ్న ఏదైనా ఉందంటే.. 22 క్యారెట్ల, 24 క్యారెట్ల బంగారానికి మధ్య ఉన్న తేడా ఏమిటి? కొంతమంది అయితే వీటి గురించి తెలియకుండానే బంగారాన్ని కొంటూ ఉంటారు. 24 క్యారెట్ల బంగారం అటే ఇది అత్యంత స్వచ్ఛమైన బంగారం అని అర్థం. అంటే మనం నేరుగా గని నుండి వెలికితీసిన బంగారాన్ని వాడలేం కాబట్టి కాస్త శుద్ధి చేయడం వల్ల మార్కెట్లో దీనిని 99.9 శాతం స్వచ్ఛమైనదిగా గుర్తిస్తారు. ఇందులో ఎలాంటి ఇతర లోహాలను కలపకుండా తయారు చేస్తారు. కాబట్టి మార్కెట్లో దీని ధర అన్నింటికంటే ఎక్కువగా ఉంటుంది. అత్యంత స్వచ్ఛత కారణంగా 24 క్యారెట్ల బంగారం సహజంగానే చాలా మృదువుగా ఉంటుంది. అలాగే మిగతా బంగారంతో పోల్చితే మెరుపులో ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ఈ మృదుత్వ స్వభావం వల్లే 24 క్యారెట్ల బంగారంతో నేరుగా ఆభరణాలను తయారు చేయడం సాధ్యం కాదు. ఒకవేళ తయారు చేసినా, అవి కొద్దిపాటి ఒత్తిడికే వంగిపోవడం లేదా వాటి అందమైన డిజైన్లు పాడైపోయే అవకాశం ఉంటుంది. ఈ సమస్యను అధిగమించడానికి మార్కెట్లోకి 22 క్యారెట్ల బంగారాన్ని తీసుకువచ్చారు. ఇందులో 22 భాగాలు అంటే సుమారు 91.6 శాతం స్వచ్ఛమైన బంగారం ఉంటే మిగిలిన 2 భాగాలలో బంగారానికి గట్టిదనాన్ని ఇచ్చే రాగి, వెండి లేదా జింక్ వంటి కఠినమైన లోహాలను కలుపుతారు. ఇతర లోహాల కలయిక వల్ల ఇది 24 క్యారెట్ల కంటే చాలా బలంగా మారి, నిత్యం ధరించే ఆభరణాల తయారీకి ఉత్తమంగా నిలుస్తుంది. ఈ రెండు రకాల బంగారు ఆభరణాల రంగు, ధరలలో కూడా తేడాలు ఉంటాయి. 24 క్యారెట్ల బంగారం మిరుమిట్లు గొలిపే ముదురు పసుపు రంగులో ఉంటే, ఇతర లోహాల కలయికతో తయారు చేసిన 22 క్యారెట్ల బంగారం మాత్రం కాస్త లేత రంగులో ఉంటుంది. ఇక ధర విషయానికి వస్తే, స్వచ్ఛత ఎక్కువగా ఉండటం 24 క్యారెట్ల ధర ఎల్లప్పుడూ 22 క్యారెట్ల కంటే ఎక్కువగానే ఉంటుంది. ఒక వేళ మీరు భవిష్యత్తు కోసం డబ్బు ఆదా చేయాలనుకుంటే లేదా కేవలం పెట్టుబడి పెట్టడమే మీ ఉద్దేశం అయితే, 24 క్యారెట్ల బంగారు నాణేలు లేదా కడ్డీలను కొనడం మంచి ఆప్షన్. అలాకాకుండా, పెళ్లిళు లేదా శుభకార్యాల కోసం అందమైన డిజైన్లతో కూడిన ఆభరణాలను కొనాలి అనుకుంటే.. మీకు 22 క్యారెట్ల బంగారం మంచిది. కాబట్టి ఈ సారి కొనేప్పుడు మీ అవసరానికి తగ్గట్టుగా సరైన నిర్ణయం తీసుకుంటే నష్టపోయే అవకాశం తగ్గుతుంది.

ఇతర లోహాల కలయికతో తయారు చేసిన 22 క్యారెట్ల బంగారం మాత్రం కాస్త లేత రంగులో ఉంటుంది. ఇక ధర విషయానికి వస్తే, స్వచ్ఛత ఎక్కువగా ఉండటం 24 క్యారెట్ల ధర ఎల్లప్పుడూ 22 క్యారెట్ల కంటే ఎక్కువగానే ఉంటుంది.

## మైక్రోసాఫ్ట్‌లో మరో విడత ఉద్యోగాల కోత

గ్లోబల్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగుల కోతలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. కంపెనీ తన మొత్తం ఉద్యోగుల్లో 2.5 శాతం వరకు తొలగించే ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ నిర్ణయాన్ని వచ్చే వారం ప్రారంభంలో ప్రకటించే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఈ కోతలు ప్రధానంగా సేల్స్, కన్సల్టింగ్, అలాగే ఎక్స్‌బాక్స్ గేమింగ్ విభాగాల్లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే ఈ వార్తలపై మైక్రోసాఫ్ట్ అధికారికంగా స్పందించలేదు. ఏఐ మౌలిక సదుపాయాలపై భారీ పెట్టుబడులు పెడుతూనే, నిర్వహణ ఖర్చులను తగ్గించే వ్యూహంలో భాగంగానే ఈ పునర్వ్యవస్థీకరణ జరుగుతున్నట్లు పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల ఎక్స్‌బాక్స్ గేమింగ్ విభాగంలో కూడా ఉద్యోగాల కోతలు, మార్కెటింగ్ బడ్జెట్ తగ్గింపు,

మీడియా సంస్థలు వెల్లడించాయి. గత ఏడాది కూడా మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగుల్లో సుమారు 4 శాతం మందిని తొలగించింది. మరోవైపు, ఏఐపై దృష్టి పెంచుతున్న టెక్నాలజీ రంగంలో ఉద్యోగాల కోతలు కొనసాగుతున్నాయి. మెటా ఈ ఏడాది తన ఉద్యోగుల్లో 10 శాతం మందిని తగ్గించే ప్రణాళిక ప్రకటించగా, అమెజాన్ ప్రపంచవ్యాప్తంగా సుమారు 16 వేల ఉద్యోగాలను తగ్గించే చర్యలు చేపట్టింది.



# ఉత్తాంధ్ర అభివృద్ధికి రన్ వే

విజయనగరం, : పవిత్రమైన ఉత్తరాంధ్ర గడ్డపై అడుగుపెట్టడం తనకు ఎంతో గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సహా సుమారు రూ.18 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, తెలుగులో అందరికీ నమస్కారం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు అర్పించారు. నేటి రోజు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో, ముఖ్యంగా స్వర్ణాంధ్ర విజన్‌లో ఒక కీలకమైన రోజని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ నృత్యమైన 'థింసా' ప్రదర్శన తనను మధురానుభూతికి లోనుచేసిందని ప్రధాని తెలిపారు. ఒకేసారి 13 వేల మంది గిరిజన మహిళలు ఈ నృత్యం చేయడం ఒక అద్భుతమని, ఇది ప్రపంచ రికార్డు సృష్టించిందని కొనియాడారు. ఈ నృత్యంలో మన తరతరాల వారసత్వం స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను ప్రధాని మోదీ హృదయపూర్వకంగా అభినందించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక కొత్త 'రన్‌వే'గా పనిచేస్తుందని మోదీ ఉద్ఘాటించారు. ఇది ఆంధ్ర యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక 'లాంచ్‌ప్యాడ్' అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో దేశంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒకే కుటుంబం పేర్లు కనిపించేవని, కానీ తమ ప్రభుత్వం మహనీయుల పేర్లను పెడుతోందని స్పష్టం చేశారు. "అయోధ్యలో విమానాశ్రయానికి వాల్మీకి మహర్షి పేరు పెట్టాం. పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరుతో ఎయిర్‌పోర్ట్ ప్రారంభించాం. అదేవిధంగా భోగాపురం విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం" అని ప్రధాని వివరించారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌ను వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

భోగాపురం ఎయిర్‌పోర్టును ఉత్తరాంధ్రకు మణిహారం= చంద్రబాబు

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారం లాంటిదని, ఈ ప్రాంత దశ, దిశను మార్చే శక్తి దీనికి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో 'అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం' ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఒకప్పుడు ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదంటూ అవహేళన చేసిన వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారని, కానీ నేడు ఇక్కడకు ఎయిర్‌బస్ వచ్చిందని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి అడ్డుపడిన శక్తులను ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఈ విమానాశ్రయానికి భూములిచ్చిన రైతులు ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని చంద్రబాబు ప్రశంసించారు. "రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నేను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చాం. ఆ హామీని నిలబెట్టుకున్నాం" అని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనంగా నిలిచే ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం గర్వకారణమని అన్నారు. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్ ఈ ఎయిర్‌పోర్టును నిర్మించడం, దీనికి తొలి అడుగులు వేసిన అశోక్ గజపతిరాజు, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా ఈ ప్రాంతం వారే కావడం విశేషమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టుల పూర్తిపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, 2028 నాటికి రాజధాని అమరావతి తొలి దశ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని ప్రకటించారు. విశాఖ ఉక్కు సెంటిమెంట్‌ను



కాపాడింది, రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధులు ఇచ్చింది ప్రధాని నరేంద్ర మోదీనే అని కొనియాడారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో తెలంగాణ దశ మారినట్లే, భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రెండేళ్లలో ప్రధాని సహకారంతో ఉత్తరాంధ్రలో రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులతో 189 ప్రాజెక్టులు తీసుకొస్తామని, తద్వారా 5.57 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రూ.2784 కోట్లతో 8 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేస్తామని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి సైతం అనుమతులు వచ్చాయని తెలిపారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మించి, టూరిజం, ఫార్మా రంగాలను అభివృద్ధి చేసి ఉత్తరాంధ్ర స్వరూపాన్ని మారుస్తామన్నారు. త్వరలోనే ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వలసలు వచ్చే రోజులు వస్తాయని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

చేసే పనితోనే సమాధానం

ఉత్తరాంధ్రలో ప్రగతి పరుగులు పెడుతోందని వ్యాఖ్య

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం జాతికి అంకితమైన చారిత్రాత్మక ఘట్టంతో ఇప్పుడు ప్రపంచం మొత్తం ఉత్తరాంధ్ర వైపు చూస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. విమానాశ్రయ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్షాల హేళనలకు తమ అభివృద్ధి పనులతోనే సమాధానమిచ్చామని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం విమానాశ్రయం ఒక బలమైన సింహద్వారంలా నిలుస్తుందని, దీని ద్వారా రాబోయే రోజుల్లో వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. "ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని కేవలం ఎర్రబస్సులు మాత్రమే తిరిగే వెనుకబడిన ప్రాంతం అని కొందరు అవహేళన చేశారు. కానీ ఈ రోజు కళ్లు తెరిచి చూడండి.. ఎర్రబస్సులు తిరిగిన నేలపైనే అధునాతన ఎయిర్‌బస్సులు ల్యాండ్ అయ్యే స్థాయికి ఉత్తరాంధ్ర ఎదిగిందని నిరూపించాం'' అని విమర్శకులకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అత్యంత వేగంగా ఉత్తరాంధ్రలో ప్రగతి పరుగులు పెడుతోందని వెల్లడించిన రామ్మోహన్‌నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంపై ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచం గర్వించే నాయకుడు ప్రధాని మోదీ నేతృత్వంలో 'వికసిత్ భారత్', ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో 'విజన్ 2047' లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో పారిశ్రామికంగా, పర్యాటకంగా ఉత్తరాంధ్ర ముఖచిత్రం పూర్తిగా మారిపోనుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

# పోలవరం, అమరావతిని పూర్తి చేస్తాం

విజయనగరం, : భోగాపురం ఎయిర్ పోర్టును ప్రారంభించినట్లుగానే వచ్చే ఏడాది పోలవరం.. ఆ తర్వాత ఏడాది అమరావతిని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభింపచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేసిన చారిత్రాత్మక సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత భావోద్వేగంతో ప్రసంగించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ వేదికగా ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని, ప్రగతి శక్తిని చాటిచెప్పిన సీఎం.. సముద్ర తీరానికి, పచ్చని కొండలకు నడుమ నిర్మితమైన ఈ విమానాశ్రయం విమాన ప్రయాణికులకు ఒక భూతల స్వర్గాన్ని, సరికొత్త అనుభూతిని అందిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. పదేళ్ల విమానాశ్రయ నిర్మాణ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ సీఎం విపక్షాల విమర్శలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. . 2015లో ప్రధాని మోదీ నాయకత్వంలో భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రకటించి, అన్ని అనుమతులు సాధించి 2019లోనే శంకుస్థాపన చేశాం. నాడు ఈ ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టింది మనమే, నేడు పనులు పూర్తిచేసి గుమ్మడికాయ కట్టింది మనమే అని చంద్రబాబు గర్వంగా ప్రకటించారు. ఇక్కడ ఎర్రబస్సు కూడా రాదంటూ గతంలో అవహేళన చేసిన వారు ఈరోజు రాజకీయంగా అడ్రస్ లేకుండా పోయారని, ఆటంకాలు సృష్టించిన ప్రతి ఒక్కరి వైఫల్యాన్ని దాటుకుని ఉత్తరాంధ్రకు భారీ ఎయిర్ బస్ తెచ్చామని స్పష్టం చేశారు. ఇదే వేదికపై నుంచి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి రెండు కీలకమైన మైలురాళ్లను సీఎం చంద్రబాబు ప్రకటించి అందరినీ ఆకట్టుకున్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసి, 2027 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగానే జాతికి అంకితం చేస్తామని తెలిపారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి మొదటి దశ నిర్మాణాత్మక పనులన్నింటినీ 2028 నాటికి పూర్తి చేసి, ప్రధాని



సమక్షంలోనే అట్టహాసంగా ప్రారంభోత్సవం జరుపుతామని సీఎం పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర పారిశ్రామిక రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని వివరిస్తూ.. గడిచిన రెండేళ్ల వ్యవధిలోనే ఈ ప్రాంతానికి 189 భారీ ప్రాజెక్టులను ఆకర్షించామని చంద్రబాబు వెల్లడించారు. రూ.6.13 లక్షల కోట్ల విలువైన ఈ పెట్టుబడులు పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే ఉత్తరాంధ్రలోని 5.57 లక్షల మంది నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని గణాంకాలతో వివరించారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు భూములిచ్చిన రైతుల త్యాగం అమూల్యమైనదని, వారికి పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలను కలుపుతూ రూపుదిద్దుకుంటున్న విశాఖ ఎకనామిక్ నోడ్‌కు ఈ ఎయిర్‌పోర్టు ఒక గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందని సీనియర్ రాజకీయనాయకులు, ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. పర్యాటకం, ఐటీ, ఆటోమొబైల్ మరియు ఫార్మా రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించే సత్తా భోగాపురానికి ఉందని, కేంద్రంలో నరేంద్ర మోదీ అండదండలతో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ అమరావతి, పోలవరంతో పాటు ఉత్తరాంధ్రను కూడా దేశంలోనే అగ్రగామిగా నిలబెడుతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

# లక్ష కోట్లతో పీపీపీలు... నెంబర్ వన్



విజయవాడ, : భారతదేశంలో మౌలిక వసతుల విప్లవాత్మక అభివృద్ధి కోసం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ రూపొందించిన పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ ప్రాజెక్టుల పైప్‌లైన్‌లో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దేశంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఆర్థిక వ్యవహారాల శాఖ విడుదల చేసిన అధికారిక వివరాల ప్రకారం రాష్ట్రాల వారీగా పిలిచిన ప్రతిపాదిత పీపీపీ ప్రాజెక్టుల విలువ, సంఖ్య పరంగా ఏపీ అగ్రభాగాన నిలిచింది. రాష్ట్రంలో ఏకంగా రూ. 1,15,578.81 కోట్ల అంచనా వ్యయంతో 270 మౌలిక వసతుల ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నట్లు కేంద్రం తన నివేదికలో స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా మొత్తం రూ. 17 లక్షల కోట్లకు పైగా విలువైన 852 ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం ఒకే గొడుగు కిందకు తెచ్చి, ప్రైవేట్ పెట్టుబడిదారులకు స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను అందించింది. ఈ జాబితాలో తమిళనాడు రూ. 87,639.65 కోట్ల విలువైన 70 ప్రాజెక్టులతో రెండో స్థానంలో నిలవగా, మధ్యప్రదేశ్ రూ. 65,496.50 కోట్లతో 21 ప్రాజెక్టులతో మూడో స్థానాన్ని దక్కించుకుంది. అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ చాలా ముందంజలో ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామికాభివృద్ధి, రోడ్లు, పోర్టులు, ఇంధన రంగం మరియు పట్టణాభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేయడంపై దృష్టి సారించింది. పీపీపీ విధానం ద్వారా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ ప్రతిపాదనలను వేగంగా సిద్ధం చేసి కేంద్ర సమ్మతిని పొందింది. రహదారులు, ఓడరేవులు, లాజిస్టిక్ పార్కులు, ఇంధన రంగానికి చెందిన కీలక ప్రాజెక్టులను ఈ 270 ప్రతిపాదనల్లో పొందుపరిచారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈ అధికారిక గణాంకాలు ఆంధ్రప్రదేశ్‌పై అంతర్జాతీయ, జాతీయ పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని పారిశ్రామిక వర్గాలు విశ్లేషిస్తున్నాయి. నిధుల కొరత లేకుండా పీపీపీ నమూనాలో ఈ మౌలిక ప్రాజెక్టులు పట్టాలెక్కితే, రాబోయే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సరికొత్త ఊపు లభించనుంది.

# చిత్తూరు జిల్లా నగరి మండలంలో కలకలం రేపిన ఘటన...

చిత్తూరు : విద్యుత్ కనెక్షన్ కోసం ఏళ్ల తరబడి న్యాయ పోరాటం చేసిన ఓ కుటుంబంపై రౌడీ మూకలు మూకుమ్మడిగా దాడి చేశాయన్న ఆరోపణలు తీవ్ర సంచలనంగా మారాయి. కోర్టు ఆదేశాలు ఉన్నా అమలు చేయలేదని... అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ పరిస్థితి వచ్చిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో విద్యుత్ శాఖ అధికారులపై, పోలీసుల వ్యవహారశైలిపై కూడా తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం గాయపడిన బాధితులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చట్టం సామాన్యుడికి రక్షణ కల్పించేందుకా...? లేక బలవంతుల చేతిలో బలహీనులు బలైపోవడానికా...? అనే ప్రశ్నకు చిత్తూరు జిల్లా నగరి మండలంలో జరిగిన ఈ ఘటన అద్దం పడుతోంది. నగరి మండలం ఓజీ కుప్పం పంచాయతీలో నివసిస్తున్న ఆర్. వెంకటేశ్వర్, శాంతిలకు చెందిన తమ సొంత భూమికి విద్యుత్ కనెక్షన్ కోసం ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. బాధితుల వాదన ప్రకారం... కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చినా, ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినా, స్థానిక స్థాయిలో విద్యుత్ శాఖ అధికారులు వాటిని అమలు చేయకుండా ఆలస్యం చేశారని ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో... విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేస్తున్న సమయంలో చందు, సుబ్రమణ్యం అనే వ్యక్తులు మరికొందరితో కలిసి తమ భూమిలోకి చొరబడి దాడి చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్, శాంతి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన వెనుక భూ కబ్జాదారులకు కొందరు అధికారులు అండగా నిలుస్తున్నారంటూ బాధితులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. విద్యుత్ శాఖ ఏఈ కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, ఉన్నతాధికారుల ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు... స్థానిక పోలీసుల వ్యవహారంపై కూడా బాధితులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన వారు బాధితులకు న్యాయం చేయకుండా ఒత్తిళ్లు తెస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. ఒక సాధారణ విద్యుత్ కనెక్షన్ కోసం ఏళ్ల తరబడి న్యాయపోరాటం చేయాల్సి రావడం... చివరకు దాడులకు గురై ఆస్పత్రి పాలవడం... ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే ఈ ఘటనపై బాధితులు చేసిన ఆరోపణలపై సంబంధిత అధికారులు, పోలీసులు ఇప్పటివరకు అధికారికంగా స్పందించాల్సి ఉంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, నిజానిజాలు వెలికితీసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, బాధిత కుటుంబం ప్రభుత్వాన్ని కోరుతున్నాం

# మహిళా ఎస్సైపై దౌర్జన్యం పరారీలో వైసీపీ నేత

శ్రీకాకుళం, : వైసీపీ అధినేత జగన్ శ్రీకాకుళం పర్యటన సందర్భంగా విధుల్లో ఉన్న బూర్జ పోలీస్‌స్టేషన్ మహిళా ఎస్సై ప్రవల్లికపై వైసీపీ నేతలు దౌర్జన్యానికి పాల్పడిన ఘటన తీవ్ర వివాదాస్పదమైంది. ఈ ఘటనకు బాధ్యుడైన ఆమదాలవలస వైసీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్‌తో పాటు ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేయడంతో ఆయన శుక్రవారం అజ్ఞాతంలోకి వెళ్లారు. ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారైన ఆయన... తాజాగా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఎస్సై ఆరోగ్యం బాగోలేకపోవడంతో జనం తోపులాట నుంచి పక్కకు తీసుకెళ్లే ప్రయత్నం మాత్రమే చేశామని, అంతేకానీ ఎలాంటి దాడి చేయలేదని చింతాడ రవి ఆ వీడియోలో వివరణ ఇచ్చారు. అయితే తమపై మహిళపై దాడి, హత్యాయత్నం, అధికారి విధులకు భంగం కలిగించడం వంటి తీవ్రమైన సెక్షన్లతో కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. చింతాడ రవికుమార్‌పై నమోదైన కేసు వివరాలను పోలీసులు నిన్న సాయంత్రం వరకు అధికారికంగా బయటపెట్టలేదు. కానీ, నిన్న ఉదయానికే ఆయన పరారయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్ కూన రవికుమార్ మాట్లాడుతూ... పోలీస్ వెబ్‌సైట్‌లో ఎక్కడా కనిపించని కేసు వివరాలు రవికి ముందే ఎలా తెలిశాయని, ఎస్పీ ఆఫీసులోనే వైసీపీ కోవర్టులు ఉ




21 మందిపై కేసులు నమోదయ్యాయి. ఇందులో పాల్గొన్న ఏ2 బొడ్డేపల్లి శ్రీనుపై గతంలో పలాస వ్యాపారి కిడ్నాప్ కేసు ఉంటే.. ఏ4 అన్నెపు కృష్ణపై ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులు ఉన్నాయని సమాచారం. మరికొందరిపై కూడా గతంలో కొట్లాటలు, ఆస్తుల ధ్వంసం కేసులు ఉన్నట్లు తేలింది. మరోవైపు, దౌర్జన్యానికి గురైన ఎస్సై ప్రవల్లికను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నిన్న పోలీస్ స్టేషన్‌లో కలిసి పరామర్శించారు. జరిగిన ఉదంతాన్ని అడిగి తెలుసుకుని ఆమెకు ధైర్యం చెప్పారు. విధుల్లో ఉన్న మహిళా అధికారిపై వైసీపీ శ్రేణులు ప్రవర్తించిన తీరును ఖండిస్తూ, బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# ఉగ్రగోదావరి..3వ ప్రమాద హెచ్చరిక జారీ

భద్రచాలం, : భద్రాచలం వద్ద గోదావరి నది మహోగ్ర రూపం దాల్చింది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు పోటెత్తడంతో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. శనివారం ఉదయానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 55.1 అడుగులకు చేరడంతో అధికారులు మూడో, చివరి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. గురువారం కేవలం 30 అడుగుల వద్ద ఉన్న నీటిమట్టం, కాళేశ్వరం నుంచి వస్తున్న వరద ప్రవాహంతో శుక్రవారం అర్ధరాత్రికి 53 అడుగులకు, శనివారం ఉదయానికి 55.1 అడుగుల ప్రమాదకర స్థాయికి చేరింది. పరిస్థితిని సమీక్షించిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్.. లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలకు సూచించారు. వరద ఉద్ధృతి కారణంగా పర్ణశాల వద్ద స్నానఘట్టాలు పూర్తిగా జలమయమయ్యాయి. సీతవాగు ఉద్ధృతికి సీతమ్మ నార చీరలు, దేవతామూర్తి పీఠంతో పాటు ఇనుప వంతెన కూడా మునిగిపోయాయి. దుమ్ముగూడెం-భద్రాచలం మధ్య శుక్రవారం సాయంత్రం నుంచే రాకపోకలు నిలిచిపోయాయి. తురుబాక ఆర్ అండ్ బీ రహదారిపై నిర్మించిన వంతెన అప్రోచ్ రోడ్లు కోతకు గురై ప్రమాదకరంగా




మారాయి. చార్ల మండలం వీరాపురం శివారులోని ఇసుక క్వారీలో అకస్మాత్తుగా వరద రావడంతో 44 మంది లారీ డ్రైవర్లు, స్థానికులు చిక్కుకుపోయారు. అధికారులు వారిని సురక్షితంగా కాపాడారు. అయితే 30కి పైగా లారీలు అక్కడే నీటిలో చిక్కుకుపోయాయి. సహాయక చర్యల సమయంలో ఇద్దరు పోలీసు అధికారులు తెప్పపై నుంచి నీటిలో పడినా, ఈదుకుంటూ క్షేమంగా బయటపడ్డారు. అశ్వాపురం మండలంలో ఓ గర్భిణిని థర్మాకోల్ తెప్పపై సురక్షిత ప్రాంతానికి తరలించారు. మరోవైపు, గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణలో రాబోయే ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది

# టూ టైర్ సిటీస్ లో విల్లా కల్చర్

కాకినాడ, :ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా స్థిరాస్తి మార్కెట్ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా స్థిరమైన వృద్ధి రేటుతో దూసుకుపోతోంది. ముఖ్యంగా రాజమండ్రి రూరల్ పరిసర ప్రాంతాలతో పాటు కాకినాడ అచ్యుతాపురం ఎకనామిక్ జోన్ వైపు వెళ్లే ప్రధాన రహదారుల వెంబడి రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. పారిశ్రామిక విస్తరణ, మౌలిక వసతుల కల్పన వేగవంతం కావడంతో ఈ కారిడార్‌లోని ల్యాండ్ మార్కెట్ వైపు మదుపరులు భారీగా ఆకర్షితులవుతున్నట్లు ఈ వారం పత్రికల బిజినెస్ పేజీలు ప్రత్యేక విశ్లేషణాత్మక కథనాలను ప్రచురించాయి. ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ఇంతలా పుంజుకోవడానికి ప్రధాన బలం గోదావరి జిల్లాల్లోని సంపన్న వర్గాల నుంచి వస్తున్న పెట్టుబడులేనని మార్కెట్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లాలో అత్యంత లాభదాయకంగా సాగుతున్న ఆక్వా రంగానికి చెందిన ప్రముఖులు, స్థానిక పారిశ్రామికవేత్తలు తమకు వస్తున్న లాభాలను సురక్షితమైన ఇన్వెస్ట్‌మెంట్ మార్గంగా భావించి భూములపై పెడుతున్నారు. షేర్ మార్కెట్, ఇతర వ్యాపారాల కంటే స్థిరాస్తి రంగానికే దీర్ఘకాలంలో తిరుగులేని లాభాలు వస్తుండటంతో, వీరంతా గ్రూపులుగా ఏర్పడి మరీ కనెక్టింగ్ రోడ్ల వెంబడి వందల ఎకరాలను కొనుగోలు చేస్తున్నారు. రాజమండ్రి రూరల్ పరిధిలోని శాటిలైట్ సిటీ పరిసరాలు, కడియం, జేగురుపాడు వైపు వెళ్లే మార్గాలతో పాటు.. కాకినాడ నుంచి అచ్యుతాపురం సెజ్ కనెక్టివిటీ ఉన్న రహదారుల ఇరువైపులా కొత్త కొత్త వెంచర్లు వెలుస్తున్నాయి. డీటీసీపీ అనుమతులతో మౌలిక వసతులు కల్పిస్తూ రియల్టర్లు వేస్తున్న లేఅవుట్లకు హాట్ కేకుల్లా డిమాండ్ ఏర్పడింది.

# తన్నీరు వర్సెస్ కల్వకుంట్ల చాపకింద నీరులా పోరు



మెదక్, : సిద్ధిపేట జిల్లాలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ లీడర్ తన్నీరు హరీశ్ రావు నిర్వహించిన పాదయాత్ర గులాబీ పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య చర్చకు తెరలేపింది. రైతాంగ సమస్యలు, కాళేశ్వరం ప్రాజెక్టు నీటి విడుదల డిమాండ్‌తో హరీశ్ రావు చేపట్టిన ఈ యాత్రకు క్షేత్రస్థాయిలో ప్రజలు, రైతుల నుంచి విశేష స్పందన లభించింది. కేవలం నియోజకవర్గ లేదా జిల్లా స్థాయి నిరసనగా కాకుండా, ఒక బహుళ ప్రజా ఉద్యమంగా ఈ యాత్ర రూపాంతరం చెందడంతో రాష్ట్రవ్యాప్తంగా హరీశ్ రావు పాదయాత్ర చేపడితే పార్టీకి పూర్వవైభవం సాధించడం తేలికవుతుందనే అభిప్రాయాలు బీఆర్ఎస్ వర్గాల్లో బలపడుతున్నాయి. అయితే, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌ను మళ్లీ అధికార దిశగా నడిపించేందుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రస్థాయి యాత్రలు, సభల బాధ్యతలను తన భుజస్కంధాలపై వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కేటీఆర్ నేతృత్వంలోనే కార్యక్రమాలు చేపట్టాలని హైకమాండ్ భావిస్తున్న తరుణంలో, క్షేత్రస్థాయి కేడర్ మాత్రం మాస్ కనెక్టివిటీ ఉన్న హరీశ్ రావు వైపే ఎక్కువగా మొగ్గుచూపుతున్నట్లు కనిపిస్తోంది. పల్లెల్లో రైతులు, సామాన్య ప్రజలతో కలిసిపోయే నైజం, సుదీర్ఘమైన సంక్షోభ నిర్వహణ అనుభవం ఉన్న హరీశ్ రావు అయితేనే కాంగ్రెస్ వైఫల్యాలను జనంలోకి బలంగా తీసుకెళ్లగలరనే వాదన గులాబీ శ్రేణుల్లో విపరీతంగా పెరిగింది. ఈ భిన్నమైన అభిప్రాయాలు బీఆర్ఎస్ లోపల ఏమైనా అంతర్గత సంక్షోభాన్ని కాకపోయినా నాయకత్వ సవాలు గా చూడవచ్చు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచీ కేటీఆర్ గ్రామీణ, పట్టణ డిజిటల్ నెట్‌వర్కింగ్, నేషనల్ అప్పీల్‌తో కార్పొరేట్ లుక్‌ను ప్రతిబింబిస్తే, హరీశ్ రావు పక్కా తెలంగాణ మాస్, అగ్రికల్చర్, గ్రౌండ్-లెవల్ ఆర్గనైజేషనల్ పవర్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సోషల్ మీడియా బిల్డప్‌ల కంటే భౌతికంగా జనంలో తిరిగే నాయకుడికే ఎక్కువ ఆదరణ ఉంటుంది కాబట్టి, సహజంగానే హరీశ్ రావు గ్రాఫ్ పార్టీ శ్రేణుల్లో పైచేయి సాధిస్తోంది. కేసీఆర్ క్రియాశీల రాజకీయాలకు కొంత దూరంగా ఉంటూ ఫామ్‌హౌస్‌కే పరిమితమైన ప్రస్తుత వాతావరణంలో, పార్టీకి అధిపతి ఎవరు అనే దానిపై ద్వితీయ శ్రేణి నాయకత్వంలో గందరగోళం నెలకొంది. కేటీఆర్‌ను తదుపరి వారసుడిగా ప్రాజెక్ట్ చేసే క్రమంలో హరీశ్ రావు పాత్రను కేవలం సిద్ధిపేట లేదా ఉమ్మడి మెదక్ జిల్లా పరిధికే పరిమితం చేస్తున్నారనే అసంతృప్తి హరీశ్ మద్దతుదారుల్లో చాలా కాలంగా ఉంది. ఇప్పుడు సిద్ధిపేట పాదయాత్ర సక్సెస్ కావడంతో.. హరీశ్ రావుకు రాష్ట్రస్థాయిలో స్వేచ్ఛనిస్తే కేటీఆర్ ప్రాబల్యం తగ్గుతుందనే ముందస్తు వ్యూహంతోనే ఆయనను మిగతా జిల్లాల్లో పాదయాత్రలకు అనుమతించడం లేదనే ఆరోపణలు విపక్షాల నుంచి రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి మార్క్ అగ్రెసివ్ రాజకీయాన్ని ఎదుర్కోవాలంటే కేవలం హైదరాబాద్ వేదికగా చేసే ప్రెస్ మీట్లు, ట్విట్టర్ వార్లతో సాధ్యం కాదని బీఆర్ఎస్ శ్రేణులు గుర్తించాయి. ఈ క్రమంలోనే ధర్నా చౌక్‌లు, ప్రాజెక్టుల సందర్శన, పొలాల బాట పట్టే విషయంలో హరీశ్ రావు చూపిస్తున్న చొరవను పార్టీ శ్రేణులు స్వాగతిస్తున్నాయి. ఈ పరిణామాలు బీఆర్ఎస్‌లో ప్రత్యక్ష చీలికకు దారితీయకపోయినా, అధికారికంగా పార్టీని నడిపిస్తున్న వర్గానికి, క్షేత్రస్థాయి బలమున్న హరీశ్ వర్గానికి మధ్య ఒక రకమైన సైలెంట్ పవర్ స్ట్రగుల్ నడుస్తోందనడానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కేసీఆర్ స్పందించి కేటీఆర్, హరీశ్ రావుల మధ్య స్పష్టమైన బాధ్యతల విభజన చేయకపోతే ఈ నెరేటివ్ పార్టీకి తీవ్ర నష్టం చేకూర్చే అవకాశం ఉంది. ఒకరికి గ్రేటర్ హైదరాబాద్, అర్బన్ నియోజకవర్గాలు, మరొకరికి రూరల్ తెలంగాణ, రైతు పోరాటాల బాధ్యతలు అప్పగించాలన్న సూచనలు కూడా పార్టీ పెద్దలకు అందుతున్నాయి.

# మంత్రి విస్తరణ లేనట్టే....



**హైదరాబాద్,** : హైదరాబాద్ నుంచి ఢిల్లీ దాకా తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతలు సాగించిన మూడు రోజుల సుదీర్ఘ చర్చలు, ఏఐసీసీ సమన్వయ కమిటీ భేటీల తర్వాత తేలిందేమిటంటే.. ఎంతోమంది సీనియర్లు, ఎమ్మెల్యేలు ఆశగా ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణ ప్రస్తుతానికి కోల్డ్ స్టోరేజీ లోకి వెళ్లిపోయింది. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా సీనియర్లంతా ఢిల్లీ వేదికగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో పలు విడతలుగా సమావేశమైనప్పటికీ, కేబినెట్ విస్తరణ లేదా మార్పుచేర్పులకు మాత్రం అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. దీంతో చాన్నాళ్లుగా మంత్రి పదవులపై ఆశలు పెంచుకున్న ఆశావహులకు నిరాశే మిగిలింది. ఈ నిర్ణయం వెనుక అధిష్ఠానం ఊరుకున్నంత ఉత్తమం.. బోడిగుండంత సుఖం అనే రక్షణాత్మక వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ప్రస్తుతం తెలంగాణ మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న బెర్తుల భర్తీ లేదా రీషఫుల్ చేపడితే.. పార్టీలో తీవ్ర అసంతృప్తి జ్వాలలు రేగుతాయనే భయం అధిష్ఠానంలో ఉంది. ఇటీవల కర్ణాటక కాంగ్రెస్‌లోనూ, పార్టీ అంతర్గత రాజకీయంలోనూ చోటుచేసుకున్న పరిణామాలు, అసంతృప్తుల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. తెలంగాణలో ఉన్న శాంతిభద్రతలను, ప్రభుత్వ స్థిరత్వాన్ని దెబ్బతీసే సాహసం ఇప్పుడు చేయకూడదని హైకమాండ్ ఒక స్పష్టమైన ముగింపునకు వచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు, కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవుల పోటీ ఊహించని మలుపులు తిరుగుతోంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వంటి సీనియర్లు ఒకవైపు గట్టిగా ఒత్తిడి తెస్తుండగా.. జెన్-జీ నినాదంతో యువ ఎమ్మెల్యేలకు సైతం ప్రాతినిధ్యం కల్పించాలనే చర్చ సరికొత్త సమీకరణాలను తెచ్చిపెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి సైతం యువ ముఖాలకు అవకాశం ఇవ్వాలనే ఆలోచనను తెరపైకి తెచ్చినట్లు వార్తలు రావడం, స్థానిక సంస్థల సమయానికి ఓటు బ్యాంకును ఆకట్టుకోవాలనే వ్యూహాలు రేసును మరింత సంక్లిష్టంగా మార్చాయి. సీనియర్ వర్సెస్ జూనియర్, రెడ్డి వర్సెస్ బీసీ, ఎస్సీ సామాజిక సమీకరణాల మధ్య సమతుల్యత సాధించడం దాదాపు అసాధ్యంగా మారడంతోనే విస్తరణ నిర్ణయాన్ని వాయిదా వేశారు. ఢిల్లీ వేదికగా ఏఐసీసీ పెద్దలు తెలంగాణ నేతలకు చాలా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పాలిటిక్స్ పక్కనపెట్టి, పాలనపై దృష్టి సారించాలని, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి వేగంగా తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి 45 రోజులకు ఒకసారి పీసీసీ సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించి.. ప్రభుత్వం, పార్టీ యంత్రాంగం మధ్య సయోధ్యను పెంచాలని ఆదేశించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, ఓటర్ల నమోదు ప్రక్రియపై దృష్టి పెట్టాలని, మంత్రి పదవుల కోసం ఢిల్లీ చుట్టూ తిరగడం కన్నా నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆశావహులకు నర్మగర్భ హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. హైకమాండ్ వ్యూహాన్ని గమనిస్తే.. పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన వేళ, ఈ రకమైన అంతర్గత కుమ్ములాటలు, ముఠా తగాదాలు బయటపడితే అది కాంగ్రెస్ ఇమేజ్‌ను ప్రజల్లో దెబ్బతీస్తుందనే ఆందోళన వారిలో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే కేబినెట్‌ను కదిలించి తేనెతుట్టెను రేపడం కంటే ఉన్న వనరులతోనే పాలనను పరుగులు పెట్టించడం శ్రేయస్కరమని భావిస్తున్నారు. ఢిల్లీ పర్యటనతో ఏదో ఒక శుభవార్త వింటామని భావించిన ఆశావహులకు అధిష్ఠానం రివర్స్ షాక్ ఇచ్చిందనే చెప్పాలి. పదుల సంఖ్యలో ఉన్న మంత్రి పదవుల పోటీదారులకు చెక్ పెడుతూ, సర్కార్ గ్రాఫ్‌ను పెంచుకునే పనుల్లో నిమగ్నం కావాలని ఆదేశించడంతో.. తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రస్తుతానికి మళ్లీ మొదటికొచ్చినట్లే కనిపిస్తోంది

# విజన్ ఎడ్యుకేషన్ అడుగులు



**హైదరాబాద్,** : తెలంగాణ విద్యావ్యవస్థలో నూతన అధ్యాయాన్ని లిఖించబోతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో పర్యటించి వచ్చిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యావ్యవస్థపై తన విజన్ ను ఆవిష్కరించారు. విద్యారంగ సమగ్ర స్వరూపాన్ని మార్చేందుకు తన వద్ద ఉన్న కార్యాచరణను స్పష్టంగా వివరించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు అతీతంగా, రాబోయే తరాల భవిష్యత్తే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన నొక్కి చెప్పారు. గత పాలకులు ఇరిగేషన్ శాఖను తమ వద్ద ఉంచుకుని, వేల పుస్తకాలు చదివామని గొప్పలు చెప్పుకుంటూ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందన్నారు రేవంత్ రెడ్డి. కానీ నేను మాత్రం ఓట్లు లేని, కేవలం బాధ్యత మాత్రమే ఉన్న విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నానని పరోక్షంగా విపక్షాలకు కౌంటర్ ఇచ్చారు. తానెలాంటి తప్పులు చేయలేదని, ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు వివాదాల్లేకుండా పూర్తి చేశానని గుర్తుచేశారు. గడిచిన నాలుగేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని, తెలంగాణ విద్యా వ్యవస్థ 28వ స్థానం నుండి 18వ స్థానానికి చేరుకుందని గణాంకాలతో సహా వెల్లడించారు. ప్రైవేట్ పాఠశాలల్లో తల్లిదండ్రులు రూ.50 వేలకు మించి ఖర్చు చేయడం లేదని, కానీ ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై రూ.1.08 లక్షలు వెచ్చిస్తోందని సీఎం స్పష్టం చేశారు. బడ్జెట్‌లో విద్యకు 9 శాతం నిధులు కేటాయిస్తున్నప్పటికీ, నాణ్యతా ప్రమాణాల్లో ప్రపంచంతో పోటీ పడటంలో మనం ఎక్కడో వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ పూర్తయినా కనీసం ఉద్యోగానికి దరఖాస్తు కూడా రాయలేని పరిస్థితి మారి తీరాలని ఉద్ఘాటించారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చడమే కాకుండా, విదేశీ పర్యటనలకు ప్రతి ఏటా ఉపాధ్యాయులను పంపి గ్లోబల్ ఎడ్యుకేషన్‌ను ఇక్కడ అమలు చేస్తామన్నారు. తనకు ఎలాంటి ఇతర కోరికలు లేవని, 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందులో మీకేమీ అనుమానాలు అక్కర్లేదన్నారు. నల్గొండ వంటి ప్రాంతాల్లో 9 మంది ఉపాధ్యాయులున్నా ఒక్క విద్యార్థి కూడా లేని పాఠశాలల పరిస్థితిని నిరసించారు. బదిలీలు చేస్తే ధర్నాలు చేయడం సరికాదన్నారు. "మీ సమస్యలు నాకు వదిలేయండి.. ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లు మీ ఇంటికే వస్తాయి. కానీ ఐదేళ్ల పాటు పిల్లల భవిష్యత్తు కోసం నా దారిలోకి వచ్చి పోరాడండి. మండలాల వారీగా క్లస్టర్లను ఏర్పాటు చేసి, పాఠశాలల అభివృద్ధికి మీరే నివేదికలు ఇవ్వండి, వాటిని అమలు చేసే బాధ్యత నాది" అని పిలుపునిచ్చారు. హాస్టల్ సంస్కృతి వల్ల పిల్లలు ఒంటరితనానికి గురై, భవిష్యత్తులో తల్లిదండ్రులను ఓల్డేజ్ హోమ్‌లలో వేసే పరిస్థితి వస్తోందని రేవంత్ రెడ్డి మానవీయ కోణాన్ని స్పృశించారు. టీచర్లు కేవలం బోధకులుగా కాకుండా తల్లిదండ్రుల స్థానంలో ఉండి గైడ్ చేయాలని కోరారు. భాష అనేది కేవలం కమ్యూనికేషన్ సాధనమేనని, జర్మనీ, జపాన్ లాంటి దేశాలపై దృష్టి సారించి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. "ప్రభుత్వ బడిలో చదివితే ఏమవుతావని ఎవరైనా అడిగితే.. తెలంగాణ సీఎం అవుతానని గర్వంగా చెప్పండి" అని వ్యాఖ్యానించి ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో సరికొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపారు.

# కమలం కొత్త వ్యూహం



**హైదరాబాద్** : తెలంగాణాలో బీజేపీ రాజకీయ వ్యూహాన్ని మార్చింది. కేంద్ర నాయకత్వం తలంటడంతో ఇప్పుడు తెలంగాణ కమలం పార్టీ నేతలు యాక్టివ్ అయ్యారు. సోషల్ మీడియాలో తెలంగాణ నాయకులు వెనకబడి ఉండటాన్ని కేంద్ర నాయకత్వంతో పాటు రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జులు కూడా తప్పుపట్టారు. డిజిటల్ యుగం నడుస్తున్న సమయంలో ఇలా వెనకబడి ఉంటే పార్టీ ఎలా ఎదుగుతుందని ప్రశ్నించారు. ఇకపై రీల్స్ చేయడం, మీమ్స్ వంటి వాటితో ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నించాలని, తెలంగాణలోని ప్రతి ఒక్క బీజేపీ నేతల సోషల్ మీడియాలో యాక్టివ్ కావాలని, వారి ఫాలోయిర్స్ సంఖ్య పెరగాలని ఆదేశాలు జారీచేసింది. తెలంగాణ ప్రభుత్వం. ఇటీవల సోషల్ మీడియా వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భవించి ఎన్ని మిలియన్ల మందికి దగ్గరయిందో గుర్తుకు తెచ్చుకోవాలని రాష్ట్ర నేతలకు బీజేపీ కేంద్ర నాయకత్వం క్లాస్ పీకింది. తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల విధానాలపై సోషల్ మీడియా వేదికగా బీజేపీ దూకుడు పెంచింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం, వ్యూహాత్మక పోస్ట్‌లతో ట్రెండింగ్ సృష్టించడం మరియు డిజిటల్ క్యాంపెయిన్ల ద్వారా కేడర్‌లో జోష్ నింపడం వంటి అంశాలపై ఆ పార్టీ ప్రధానంగా దృష్టి సారించింది. ఇందుకోసం ప్రతి నేత సోషల్ మీడియాను హ్యాండిల్ చేసేందుకు సిబ్బందిని కూడా నియమించుకున్నారని తెలిసింది. తమ పర్యటనలతో పాటు ప్రభుత్వంపై విమర్శలు కూడా ఇందులో చోటు చేసుకుంటున్నాయి. సోషల్ మీడియా వ్యూహాలతోనే అధికారంలోకి రాగలమని బీజేపీ కేంద్ర నాయకత్వం నమ్ముతుంది. దేశంలో, రాష్ట్రంలోసోషల్ మీడియా వినియోగం పెరిగిపోవడంతో దానిని అందిపుచ్చుకుని వెళితే తప్ప అధికారానికి దగ్గరకు కాలేమని పదే పదే చెప్పిన మాటలు కమలనాథులకు ఇప్పటికి చెవికి ఎక్కినట్లున్నాయి. ప్రభుత్వంపై విమర్శలతో పాటు కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పాలనా విధానాలను, నిర్ణయాలను నిరసిస్తూ నిరంతరం డిజిటల్ అస్త్రాలు సంధిస్తున్నారురాష్ట్ర ప్రభుత్వ హామీలు, ప్రజా సమస్యలపై ప్రత్యేక హ్యాష్‌ట్యాగ్‌లతో సోషల్ మీడియాలో పోస్టులు హోరెత్తిస్తున్నారు. రాష్ట్ర నాయకులు సైతం ఆన్‌లైన్ చర్చల్లో పాల్గొంటూ కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నారు. మొత్తం మీద తెలంగాణ బీజేపీలో పెద్ద మార్పు వచ్చినట్లుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# శారీరక దృఢత్వం పోలీసింగ్‌కు పునాది

## ప్రజాసేవలో ఉత్తమ ఫలితాలకు క్రమశిక్షణ తప్పనిసరి

## అంకితభావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## వారాంతపు కవాతుకు హాజరైన జిల్లా ఎస్పీ డి.జానకి,

మహబూబ్ నగర్ : జిల్లా పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ శారీరకంగా దృఢంగా, మానసికంగా అప్రమత్తంగా ఉండి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ జానకి, సూచించారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో నిర్వహించిన వారాంతపు కవాతుకు జిల్లా ఎస్పీ హాజరై పరేడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కవాతులో పాల్గొన్న అధికారులు, పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, వాటిని సమర్థవంతంగా నిర్వర్తించేందుకు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, అప్రమత్తత అత్యంత అవసరమని ఎస్పీ తెలిపారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రతిరోజూ వ్యాయామం, పరేడ్, ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో క్రమం తప్పకుండా పాల్గొని తమ శారీరక సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించాలంటే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో సమయపాలన, అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణను పాటిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.



ప్రతి పోలీసు సిబ్బంది తమ సేవల ద్వారా శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, రూరల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 5 నుంచి కొత్త పెన్షన్లు



వరంగల్, : తెలంగాణ రాష్ట్రంలో కొత్త పింఛన్ల పంపిణీని 5 నుంచి ప్రారంభించాలనే నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారు. ఈ పింఛన్లు ముఖ్యంగా తలసేమియా, సికిల్ సెల్ ఎనిమియా బాధితుల కోసం ప్రత్యేకంగా అందించబడనున్నాయి. ఈ విషయాన్ని పంచాయతీ రాజ్ శాఖపై గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో వెల్లడించారు. ముఖ్యమంత్రి, బాధిత కుటుంబాలకు ఉపశమనం కలిగించేందుకు ఈ పింఛన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అర్హులైన బాధితులను గుర్తించి, వెంటనే పింఛన్ల పంపిణీ ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వితంతు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులందరికీ కూడా పింఛన్లు మంజూరు చేయాలని సీఎం సూచించారు. దివ్యాంగులు చనిపోయినప్పుడు వారి భార్యలకు ఆలస్యం లేకుండా వెంటనే పింఛన్లు అందించాలనే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మండల స్థాయిలో అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు ఎంపీడీవోలు బాధ్యత వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మండల పరిషత్తు సమావేశాలను 45 రోజులకు ఒకసారి నిర్వహించాలని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆహ్వానించాలని తెలిపారు. ఈ సమావేశాలు గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు సహాయపడతాయని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామానికి తారు రోడ్డు నిర్మాణం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. పంచాయతీ కార్యాలయాలు గ్రామ జనాభా ఆధారంగా వర్గీకరించి నిర్మించాలనే ఆదేశాలు కూడా ఇచ్చారు. పారిశుద్ధ్య పనులు, ఇతర అంశాలకు సంబంధించి కార్యదర్శులు పూర్తి స్థాయిలో బాధ్యత వహించాలని సీఎం తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీకి సంబంధించి నాణ్యత విషయంలో రాజీపడొద్దని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో తాగు నీటి సరఫరాలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ తాగు నీటి సరఫరా, హైదరాబాదు వాటర్ బోర్డ్, ఇరిగేషన్ అధికారులు సమన్వయ సమావేశాలు నిర్వహించాలి. తాగు నీటికి ప్రాధమికత ఇవ్వాలని ఆయన తెలిపారు. గ్రామీణ తాగు నీటి పథకాల పరిధిలో పనిచేసే వారికి వేతనాలు కచ్చితంగా ఐదో తేదీలోపు అందించాలనే ఆదేశాలు ఇచ్చారు. కోటి మంది మహిళలకు పంపిణీ చేయాల్సిన ఇందిరమ్మ చీరలు ఆకట్టుకునే డిజైన్‌లో ఉండాలని, నాణ్యత విషయంలో ఎటువంటి రాజీపడొద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిజైన్ల రూపకల్పనలో నిఫ్ట్ విద్యార్థులను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

# ఆపరేషన్ ముస్కాన్ Nmm ద్వారా 125 మంది చిన్నారుల రక్షణ- జిల్లా ఎస్పీస్నేహ మెహ్రా

వికారాబాద్ : జిల్లా వ్యాప్తంగా అన్నీ శాఖల సమన్వయం తో ఆపరేషన్ ముస్కాన్‌చీఎఎ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, భిక్షాటన, విద్యకు దూరమైన చిన్నారులను గుర్తించి రక్షించేందుకు జిల్లా పోలీసులు సంబంధిత శాఖలతో సమన్వయంగా విస్తృత చర్యలు చేపట్టినట్టు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఎఖూ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గత నెల మొదటి నుండి 31-07-2026 వరకు జిల్లాలో మొత్తం 125 మంది చిన్నారులను రక్షించినట్లు తెలిపారు. వీరిలో 116 మంది బాలురు, 9 మంది బాలికలు ఉన్నారు. రక్షించబడిన చిన్నారుల్లో 97 మంది బాల కార్మికులు, 26 మంది చదువు మానేసిన (డ్రాప్‌ఔట్) చిన్నారులు, ఒకరు భిక్షాటనలో ఉన్న చిన్నారి, ఒక బాల్య వివాహాన్ని అడ్డుకుని సంబంధిత చిన్నారిని రక్షించినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన 41 మంది చిన్నారులను కూడా గుర్తించి రక్షించినట్లు పేర్కొన్నారు.

# క్యూర్ కు 28 శాతం మార్కులే

**హైదరాబాద్:** 70 ఏళ్ల చరిత్ర కలిగిన జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో తెలంగాణ ప్రభుత్వం కొత్తగా రూపొందించిన 'క్యూర్' ముసాయిదా బిల్లు మహానగర పాలనా సంస్కరణల విషయంలో ఆశించిన స్థాయిలో లేదని విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి. బెంగళూరు కేంద్రంగా పని చేసే పాలనా అధ్యయన సంస్థ 'జనాగ్రహ' నిర్వహించిన సమీక్షలో ఈ ముసాయిదాకు కేవలం 28 శాతం మార్కులే లభించాయి. పొరుగు రాష్ట్రమైన కర్ణాటక తీసుకొచ్చిన 'గ్రేటర్ బెంగళూరు అథారిటీ' (జీబీఏ చట్టం 2024) సాధించిన 38 శాతంతో పోలిస్తే.. హైదరాబాద్ కోసం ప్రతిపాదించిన ఈ బిల్లు సంస్కరణల పరంగా వెనుకబడి ఉందని సదరు అధ్యయనం ఎత్తిచూపింది. హైదరాబాద్ నగరాన్ని సమగ్రమైన ఏకైక అర్బన్ రీజియన్‌గా ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దేందుకు ఒక అధికారిక ఏకీకృత వ్యవస్థ లేకపోవడమే ఈ బిల్లులోని ప్రధాన లోపంగా విశ్లేషణ పేర్కొంది. ప్రస్తుతం రవాణా, గృహ నిర్మాణం, మురుగునీటి పారుదల, భూ వినియోగం వంటి కీలకమైన బాధ్యతలను వివిధ ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీలు ఎవరికి వారే స్వతంత్రంగా నిర్వహిస్తున్నాయని నివేదిక తెలిపింది. వేర్వేరు సంస్థల మధ్య అనుసంధానం లోపించడంతో నగర అభివృద్ధి ప్రణాళికలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోతున్నాయని స్పష్టం చేసింది. నగర పాలన సమర్థవంతంగా సాగాలంటే ప్రజలు ఎన్నుకున్న స్థానిక ప్రజాప్రతినిధులకు సమస్యలను తక్షణమే పరిష్కరించే అసలైన అధికారాలు ఉండాలని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ బిల్లు ద్వారా మేయర్, కౌన్సిల్‌ల అధికారాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని.. నైబర్‌హుడ్ పరిధిలోని నిర్ణయాల్లో స్థానిక పౌరులకు భాగస్వామ్యం కల్పించేలా స్పష్టమైన నిబంధనలు చేర్చాలని సూచించారు. నగర పరిపాలనా వ్యవస్థను నిరంతరం జవాబుదారీగా ఉంచేందుకు స్వతంత్ర పర్యవేక్షణ, తనిఖీ యంత్రాంగాన్ని నెలకొల్పాలని పేర్కొన్నారు. మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీ (ఎంపీసీ), హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎమ్‌డీఏ), ముఖ్యమంత్రి అధ్యక్షతన ఉండే అత్యున్నత పాలనా మండలి విధుల మధ్య ఎలాంటి పునరావృతం లేకుండా స్పష్టమైన విభజన ఉండాలని పేర్కొన్నారు. బృహత్తర నగరాల నిర్వహణలో భారత దేశంలోనే హైదరాబాద్ ఒక మార్గదర్శక మహానగర పాలనా నమూనాగా ఎదిగేందుకు గొప్ప అవకాశం ఉందని జనాగ్రహ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీకాంత్ విశ్వనాథన్ అభిప్రాయ పడ్డారు. అత్యున్నత పాలనా మండలి సజావుగా పని చేసేందుకు ఒక పూర్తిస్థాయి సచివాలయాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే నగర ప్రాధాన్యతలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు హైదరాబాద్ వ్యవహారాల మంత్రి వంటి ప్రత్యేక రాజకీయ బాధ్యుడిని నియమించాలని ఆయన స్పష్టం చేశారు.

# మిడిల్ క్లాసు కష్టాలు...

**హైదరాబాద్ :** ఒకటో తారీకు జీతం వస్తుంది. ఆ తర్వాత ఈఎంఐ కట్టాలి. క్రెడిట్ కార్డు బిల్లు కట్టాలి.. ఇంటి రెంట్ కట్టాలి. పిల్లల స్కూల్ ఫీజులు కట్టాలి. నెలవారి ఖర్చుకు ఎంతోకొంత ఎకౌంట్లో ఉంచుకోవాలి. ఇవన్నీ చేసిన తర్వాత ఏం మిగులుతుంది..జీతం ఆవగింజంత ఉంటే.. ఖర్చులు మామిడికాయ సైజులో ఉంది. ఇలాంటప్పుడు నాలుగు రాళ్లు వెనక వేయడం కాదు కదా.. కనీసం జీవితాన్ని ముందుకు సాగించడం కూడా కష్టమే. నచ్చినవి తినలేము. ఇష్టమైన వాటిని కొనుగోలు చేయలేము. బాగున్న వాటిని సొంతం చేసుకోలేము. ఊహల్లో బతకడం.. కష్టాలను తిట్టుకోవడం.. ఇదే మిడిల్ క్లాస్ జీవితం..మనదేశంలో పేదవాళ్లు ఒక అంచనాలో బతుకుతారు. డబ్బున్న వాళ్లు కూడా ఒక అంచనాలో బతుకుతారు. కానీ మిడిల్ క్లాస్ వాళ్ళు ఎటువంటి అంచనా వేసుకోలేరు. ఎందుకంటే వాళ్లకు ప్రతి విషయంలోనూ ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ఏవైనా నిర్ణయాలు తీసుకోవాలంటే ఆర్థికంగా ఇబ్బందులు తప్పవని.. ముందుగానే జాగ్రత్త పడతారు. జాగ్రత్తగా ఉన్నంత మాత్రాన ఖర్చులు ఆగవు కదా.ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో జీవించే మిడిల్ క్లాస్ వాళ్లకు ప్రతిరోజు ఒక పజిల్ మాదిరిగానే ఉంటుంది. అక్కడ జీవించే మిడిల్ క్లాస్ ప్రజల కష్టాల మీద ఒక వ్యక్తి చేసిన వీడియో సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తోంది. ఈఎంఐ.. కిరాయిలు.. కుటుంబ ఖర్చులు.. వీటన్నింటికీ జీతం సరిపోక కనీసం మటన్ కూడా కొనుగోలు చేయడం కష్టమవుతుంది. జీవితంలో ఎటువంటి ఎదుగుదల



లేకుండా.. పెళ్లి జరిగిన తర్వాత.. పిల్లలు పుట్టిన తర్వాత.. వారి బాధ్యతలతోనే జీవితం సంకనాకి పోతుందని.. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి చెప్పాడు. ఈ వీడియోను చాలామంది తమకు అనుకూలంగా ఉందని వ్యాఖ్యానిస్తున్నారు. తమది కూడా ఇటువంటి దుస్థితేనని వాపోతున్నారు. మా మనసులో ఉన్న బాధను మొత్తం వ్యక్తం చేశావని చాలామంది కామెంట్లు చేస్తున్నారు.గతంతో పోల్చి చూస్తే హైదరాబాద్ నగరంలో మిడిల్ క్లాస్ వల్ల కష్టాలు విపరీతంగా పెరిగిపోయాయి. అన్ని ఖర్చులు పెరిగిపోవడం.. వాటికి తగ్గట్టుగా వేతనాలు పెరగపోవడంతో చాలామంది ఆర్థికంగా కష్టాలు పడుతూనే ఉన్నారు. పెళ్లి.. పిల్లలు.. బాధ్యతలు.. ఇవన్నీ కళ్ళ ముందు కనిపిస్తుంటాయి కాబట్టి.. చాలామంది కష్టాలను పంటి కింద భరిస్తూ.. తమ ఇబ్బందులను తిట్టుకుంటూ జీవితాన్ని సాగిస్తుంటారు. ఎందుకంటే అంతకుమించి చేయడానికి మిడిల్ క్లాస్ వాళ్లకు అవకాశం లేదు.

# భారత్ కు జిన్ పింగ్

**న్యూఢిల్లీ :** 2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణ తర్వాత భారత్?చైనా సంబంధాలు గణనీయంగా దెబ్బతిన్నాయి. ఆ తర్వాత దాదాపు ఆరేళ్లపాటు భారత ప్రధాని నరేంద్రమోదీ చైనాకు వెళ్లలేదు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భారత్‌ను సందర్శించలేదు. ఇటీవలే భారత్?చైనా సంబంధాలు మళ్లీ పునరుద్ధరణ జరిగింది. ఈ క్రమంలో ప్రధాని నరేంద్రమోదీ కొన్ని నెలల క్రితం చైనా పర్యటనకు వెళ్లారు. ఇక ఇప్పుడు సెప్టెంబర్ 12?13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సమ్మిట్‌కు జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం ఉంది. దీంతో రెండు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతలను మరింత తగ్గించి, కొత్త సంబంధాల పునాది వేసే అవకాశంగా ఉంది.గల్వాన్ ఘర్షణ తర్వాత సరిహద్దు ఉద్రిక్తతలు, సైనిక ఘర్షణలు, వాణిజ్య పరిమితులు వంటివి రెండు దేశాల సంబంధాలను దెబ్బతీశాయి. 2019లో మామల్లపురంలో జరిగిన అనధికారిక సమ్మిట్ తర్వాత జిన్‌పింగ్ భారత్‌కు రాలేదు. అయితే ఇటీవలి కాలంలో ఇరు దేశాల సంబంధాల్లో కొంత మెరుగుదల కనిపిస్తోంది. 2024లో కజాన్‌లోనూ, 2025లో తియాన్‌జిన్‌లోనూ ప్రధాని మోదీ, జిన్‌పింగ్ కలుసుకున్నారు. సరిహద్దు విషయంలో కొన్ని అవగాహనలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో జిన్‌పింగ్ రాక భారత్?చైనా సంబంధాల్లో మరో ముఖ్యమైన మలుపుగా మారే అవకాశం ఉంది.భారత్ బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న సందర్భంలో జరుగుతున్న ఈ సమ్మిట్ ప్రపంచ రాజకీయాల్లో కూడా ముఖ్యమైనది. రష్యా, ఇరాన్ వంటి దేశాల నాయకులు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. పశ్చిమాసియా సంక్షోభం, గ్లోబల్ సౌత్ సమస్యలు, ఆర్థిక సహకారం వంటి అంశాలు చర్చల్లో ఉంటాయి. జిన్‌పింగ్ హాజరైతే ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలకు కూడా అవకాశం ఏర్పడుతుంది. సరిహద్దు సమస్యలు, వాణిజ్య అసమతుల్యత, పెట్టుబడులు వంటి అంశాలపై చర్చ జరగవచ్చు.ఈ పర్యటనతో రెండు దేశాల మధ్య నమ్మకం పెరిగే అవకాశం ఉంది. వాణిజ్య సంబంధాలు మెరుగుపడటం, సరిహద్దు ఉద్రిక్తతలు మరింత తగ్గడం, బహుపక్ష వేదికల్లో సహకారం పెరగడం వంటి ఫలితాలు రావచ్చు. అయితే సరిహద్దు విషయంలో ఇంకా పూర్తి పరిష్కారం లేకపోవడం, పరస్పర అపనమ్మకం, ప్రాంతీయ రాజకీయాలు వంటివి సవాళ్లుగా ఉంటాయి. అయితే జిన్‌పింగ్ పర్యటనపై? అధికారిక ప్రకటన ఇంకా రాలేదుగల్వాన్ ఘటన తర్వాత తొలిసారి జిన్‌పింగ్ భారత్‌కు రావడం రెండు పెద్ద ఆసియా శక్తుల మధ్య సంబంధాలను కొత్త దిశలో నడిపించే అవకాశం ఉంది. బ్రిక్స్ వేదిక దీనికి అనుకూల వాతావరణం కల్పిస్తుంది. అయితే నిజమైన పురోగతి సరిహద్దు, వాణిజ్య సమస్యలపై కాంక్రీట్ చర్యలపైనే ఆధారపడి ఉంటుంది.

# గ్రాస్ రూట్ కు దూరంగా కవిత...




**హైదరాబాద్,** : మొగుడు కొట్టినందుకు కాదు తోటికోడలు నవ్వినందుకే నే ఏడుస్తున్నా" అనే నానుడి తెలంగాణ రాజకీయాల్లో అచ్చం సరిపోతుంది. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన విమర్శలు విన్నప్పుడు ప్రతి ఒక్కరికీ ఇదే నిజమనిపిస్తుంది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు గురించి, లాభనష్టాల గురించి లోతుగా లెక్కలు వేసుకున్న తర్వాతే కేటీఆర్ విద్యార్థులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. కానీ కవిత మాత్రం ఆ మాత్రం ధైర్యం కూడా చేయలేకపోయారు. దాదాపు నెలరోజులుగా ఢిల్లీలో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనలు చేస్తున్నా, ఆ పోరాటాలు ఎంతో ఉద్రిక్తంగా మారినా ఆమె ఎప్పుడూ మొక్కుబడిగా స్పందించారే తప్ప విద్యార్థులకు నిజమైన అండగా నిలబడే ప్రయత్నం ఎన్నడూ చేయలేదుఢిల్లీలో విద్యార్థుల ఆందోళనలు పూర్తిగా ముగిసిన తర్వాత మీడియా ముందుకు వచ్చి తాపీగా మాట్లాడడం ఆమె వైఫల్యానికి నిదర్శనం. ఆ సమయంలో ఊరుకుంటే బాగుండేది కానీ ఆమె అనవసరమైన విమర్శలకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు విద్యార్థులతో కలిసి శనివారం సాయంత్రం భారీ ర్యాలీలో పాల్గొనడాన్ని ఆమె తీవ్రంగా తప్పుపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల విజయాన్ని స్వయంగా తన ఖాతాలో వేసుకున్నారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థులు ఎక్కడ ప్రశ్నిస్తారో అనే భయంతోనే రేవంత్ రెడ్డి ఈ కొత్త నాటకాలు ఆడుతున్నారని ఆమె ఆరోపించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పోరాటాలు చేయకుండా కేవలం మాటలతో కాలక్షేపం చేసే నాయకులకు ఇటువంటి విమర్శలు చేయడం పరిపాటిగా మారింది.కాంగ్రెస్ పార్టీకి మొదట్నుంచీ విద్యార్థుల విషయంలో స్పష్టమైన వైఖరి ఉంది. ఆ పార్టీ ఎలాంటి ఉద్దేశ్యాలు కలిగి ఉన్నప్పటికీ ఈ ఆందోళనలకు బహిరంగంగానే తన సంఘీభావం తెలిపింది. పార్లమెంటు లోపల, బయట విద్యార్థుల తరపున గట్టిగా పోరాడింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, మంత్రులు, ఆ పార్టీ సీనియర్ నేతలు అందరూ విద్యార్థులకు మద్దతుగా ఆందోళనలు నిర్వహించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు కూడా ప్రత్యక్షంగా నిరసనల్లో పాల్గొన్నారు. కనుక విద్యార్థుల ఆందోళనలలో కాంగ్రెస్ పార్టీ కూడా ఒక భాగస్వామి అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

# రహదారి భద్రతను మరింత కట్టుదిట్టం

## -అక్రమ పార్కింగ్ పై కఠిన చర్యలు

## -తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు

## జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ హెచ్చరిక

మహబూబాబాద్: తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీవో) శంకర్ నాయక్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం, మహబూబాబాద్ జిల్లా గుండా వెళ్లే రెండు జాతీయ రహదారుల వెంట రహదారి భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లా గుండా వెళ్లే రెండు జాతీయ రహదారుల వెంట ఉన్న భోజనశాలలు, హోటళ్లు, విశ్రాంతి కేంద్రాల వద్ద లారీలు, బస్సులు, ట్రాక్టర్లు తదితర భారీ వాహనాలను రాత్రి వేళల్లో నిర్లక్ష్యంగా నిలిపివేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రహదారి పక్కన నిలిపిన వాహనాలకు వెనుక భాగంలో ఎరుపు ప్రతిబింబించే పట్టీలు లేదా ప్రతిబింబించే పలకలు, నిలుపుదల దీపాలు, హెచ్చరిక త్రిభుజ గుర్తులు లేకపోవడం వల్ల వేగంగా వచ్చే వాహనాలు ఢీకొనే ప్రమాదం అధికంగా ఉంటుందని తెలిపారు. డ్రైవర్లు, వాహన యజమానులు తప్పని సరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. మోటారు వాహనాల చట్టం?1988, సెక్షన్ 122 ప్రకారం జాతీయ రహదారులపై అకారణంగా లేదా ఇతరులకు ప్రమాదం కలిగే విధంగా వాహనాలను నిలిపి వేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. అలాంటి వాహనాల ఛాయాచిత్రాలు, దృశ్యాల ఆధారంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా వాహనాలు నిలిపివేయరాని ప్రాంతాల్లో వాహనాలను నిలిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రహదారిపై నిర్లక్ష్యంగా వాహనాలను వదిలేయడం వల్ల ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే కఠిన చర్యలు తప్పవన్నారు. రవాణా శాఖ సూచనలు మహబూబాబాద్ జిల్లా గుండా వెళ్లే రెండు జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులు మినహా వాహనాలను నిలిపి వేయరాదు. వాహనాలను భోజనశాలలు, హోటళ్ల ముందు లేదా రహదారి అంచున ప్రమాదకరంగా నిలిపివేయరాదని, తప్పని సరిగా ఆపాల్సి వస్తే రహదారికి సురక్షితమైన దూరంలో మాత్రమే నిలిపివేయాలని, వాహనం వెనుక భాగంలో ఎరుపు ప్రతిబింబించే పట్టీలు లేదా ప్రతిబింబించే పలకలు, ప్రతిబింబించే పట్టీ, నిలుపుదల దీపాలు తప్పనిసరిగా ఉండాలి.రాత్రి సమయంలో ప్రతిబింబించే హెచ్చరిక త్రిభుజ గుర్తు ఏర్పాటు చేయాలని, వాహనాల సాంకేతిక సామర్థ్య ధ్రువీకరణ (ఫిట్‌నెస్), బ్రేకులు, టైర్లు, దీపాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలి.అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం పూర్తిగా నివారించాలని మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయం ద్వారా ఒక ప్రకటన ద్వారా తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ రహదారులపై డీటీవో శంకర్ నాయక్ మాట్లాడుతూ, "మహబూబాబాద్ జిల్లా గుండా వెళ్లే రెండు జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరి భద్రతే మా ప్రధాన లక్ష్యం. వాహన యజమానులు, డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.


# కరీంనగర్ లో గల్లీగల్లీని అభివృద్ధి చేస్తా: కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి



**కరీంనగర్ :** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని గల్లీగల్లీని అభివృద్ధి చేస్తానని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తానని స్పష్టం చేశారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, పరామర్శలతో బిజీబిజీగా గడిపారు. ఉదయం 9 గంటలకు తన నివాసం వద్దకు వచ్చిన సందర్శకులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్న బండి సంజయ్ ఆ తరువాత 10.30 గంటలకు స్థానిక కార్పొరేటర్లు, బీజేపీ నాయకులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత 48వ డివిజన్ లోని విద్యానగర్ కురుమవాడలో కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తోపాటు స్థానిక కార్పొరేటర్ కర్ర పద్మ అనిల్ తో కలిసి కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ నిధుల్లో రూ.80 లక్షలు యూఐడీఎఫ్ నిధులు కాగా, మిగిలిన రూ.20 లక్షలు మున్సిపల్ సాధారణ ఫండ్ కు సంబంధించినవి. అనంతరం 19వ డివిజన్ లోని రేకుర్తి ముదిరాజ్ కాలనీకి వెళ్లిన కేంద్ర మంత్రి రూ.40 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, పైప్ లైన్ పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. అట్లాగే లక్ష్మీ నరసింహ కాలనీలో రూ.57 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, పైప్ లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. అక్కడి నుండి మొగ్దుంపూర్ వెళ్లిన కేంద్ర మంత్రి రూ.10 లక్షల జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మించిన మహిళాశక్తి ధరణి గ్రామైఖ్య సంఘ భవనాన్ని స్థానిక సర్పంచ్ శివకుమార్ తో కలిసి ప్రారంభించారు. అట్లాగే రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయిన్ ను ప్రారంభించారు. అంతకుముందు చింతకుంట వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అంబేద్కర్ భవన్ సమీపంలో నిర్వహించిన 'వన మహోత్సవం-2026 లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కు అధికారులతోపాటు మహిళలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి స్వయంగా మొక్కలను నాటారు. మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్, అధికారులు సైతం మొక్కలు నాటారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ లోని ప్రతి గల్లీగల్లీని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ముఖ్యంగా అభివృద్ధికి అంతగా నోచుకోని నగర శివారు గ్రామాల్లోని గల్లీగల్లీలో సీసీ రోడ్లను నిర్మిస్తాం. అందుకోసం కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తాం. ఇప్పటికే స్మార్ట్ సిటీ కింద 900 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దినం. ఇవిగాకుండా అమ్రుత్ 1, 2 కింద 279 కోట్ల రూపాయలు ఖర్చు చేసినం. అట్లాగే అర్బన్ డెవలెప్ మెంట్ ఫండ్ కింద రూ.50 కోట్లు వచ్చినయ్. వాటితో గల్లీల్లో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినం. తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం కేంద్రమే పూర్తిగా 156 కోట్లను మంజూరు చేసింది. శరవేగంగా పనులు జరుగుతున్నాయి.తాజాగా 840 కోట్ల యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలే మారబోతున్నాయి. కరీంనగర్ లో మోడల్ రోడ్లను నిర్మిస్తాం. స్కై వాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను నిర్మిస్తాం, నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ మోటార్, ఇంధనం ఉపయోగించే రవాణా వాహనాలు వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తాం. కరీంనగర్ శివారు ప్రాంతాల్లోని గల్లీగల్లీలో సీసీ రోడ్లను నిర్మిస్తాం. అభివృద్ధిలో తెలంగాణలోనే కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడంతోపాటు సుందర నగరంగా మార్చబోతున్నాం. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు తనకు ఓట్లేసి గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు శాయశక్తులా క్రుషి చేస్తున్నా. అందుకోసం నా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే రూ.22 వేల కోట్లు నిధులు ఖర్చు పెట్టిన. పలు అభివృద్ధి పనులు చేసిన. త్వరలోనే వివిధ కేంద్ర పథకాల కింద మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నా.

# తీవ్ర వర్షభావ పరిస్థితులతో నీటి కష్టాలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో భీమా నది పరిసర ప్రాంతాల్లో పరిస్థితులు దారుణంగా మారాయి. కర్ణాటక రాష్ట్రం నిర్మించిన రోడ్-కమ్-బ్యారేజీల వల్ల తెలుగు రాష్ట్రాలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఒక్కో బ్యారేజీ 1.5 టీఎంసీ నీటిని నిల్వ చేస్తుందని చెబుతున్నప్పటికీ, వాస్తవానికి 3 టీఎంసీలకు పైగా నీటిని నిల్వ చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కృష్ణా నది కూడా ఈ పరిస్థితిని అనుభవిస్తోంది, దీంతో పాలమూరు జిల్లాలో పంటలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. ప్రస్తుత కరవు పరిస్థితుల్లో, సాగు మరియు తాగు నీటికి కూడా కష్టాలు తప్పవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు లేకపోవడం, పంటల సాగు ప్రశ్నార్థకంగా మారడం రైతులకు కష్టాలను తెచ్చిపెడుతోంది. తొలకరి చినుకులు పడుతున్నా, రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి తీవ్రంగా కష్టపడుతున్నారు. నారాయణపేట జిల్లా తంగిడిగి వద్ద కృష్ణా మరియు భీమా నదుల సంగమం ద్వారా రాష్ట్రంలోకి నీటిని ప్రవేశపెట్టడం జరుగుతోంది. కర్ణాటక ప్రభుత్వం 7 రోడ్-కమ్-బ్యారేజీలను నిర్మించడంతో, ఈ ప్రాంతంలో నీటి నిల్వ సమస్యలు పెరిగాయి. గూడూరు, చిగనూరు, కందళ్లి, యాద్గిర్, సన్నత్తి, నీలోగి, గానుగాపూర్ వంటి ప్రాంతాల్లో



ఈ బ్యారేజీలు నిర్మించబడ్డాయి.ఈ బ్యారేజీల నిర్మాణం వల్ల కృష్ణా నదిపై గిరిజాపూర్, గూగల్, తింతిని బ్యారేజీల ద్వారా పెద్ద ఎత్తున నీటిని నిల్వ చేయడం జరుగుతోంది. ఈ బ్యారేజీల సామర్థ్యం 1.5 టీఎంసీగా చెబుతున్నా, వాస్తవానికి 3 టీఎంసీలకు పైగా నీటిని నిల్వ చేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. గతంలో ఇనుప షీట్లు ఉపయోగించి నీటిని నిల్వ చేసేవారు, ఇప్పుడు హైడ్రాలిక్ గేట్లు మరియు రబ్బర్లు ఉపయోగించి నీటిని అడ్డుకుంటున్నారు. కర్ణాటక ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘిస్తూ రోడ్-కమ్-బ్యారేజీలు నిర్మించడం, తెలుగు రాష్ట్రాలకు నష్టాన్ని కలిగిస్తోంది. ఈ పరిస్థితులు కొనసాగితే, సాగు మరియు తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పాలమూరు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వర్షంలో తడిస్తే ఆరోగ్యానికి మంచిదేనా...?



వర్షాకాలంలో చల్లని జల్లులు, ఆహ్లాదకరమైన వాతావరణం చాలా మందిని వర్షంలో తడవడానికి ఆకర్షిస్తాయి. పరిమిత సమయం పాటు వర్షంలో తడవడం వల్ల మానసిక ప్రశాంతత, ఉల్లాసం కలగవచ్చని నిపుణులు చెబుతున్నారు.

వర్షపు చినుకులు ఒత్తిడిని తగ్గించి మనసుకు సేదతీరే అనుభూతిని కలిగిస్తాయి. వర్షాకాలం రాగానే చల్లని గాలులు, మెల్లని జల్లులు ప్రకృతిని మరింత అందంగా మారుస్తాయి. ఈ సమయంలో చాలా మందికి వర్షంలో తడవాలని, స్నేహితులతో కలిసి సరదాగా గడపాలని అనిపిస్తుంది. అయితే జలుబు, జ్వరం వస్తాయనే భయంతో చాలామంది వెనుకడుగు వేస్తారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పరిమిత సమయం పాటు వర్షంలో తడవడం కొంతమందికి మానసిక ఉల్లాసాన్ని కలిగించవచ్చు. అయితే కొన్ని ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. వర్షపు చినుకులు, చల్లని వాతావరణం మనసుకు ప్రశాంతతను కలిగిస్తాయి. ప్రకృతితో సన్నిహితంగా గడపడం వల్ల ఒత్తిడి తగ్గినట్లు అనిపించవచ్చు. వర్షంలో కొద్దిసేపు గడపడం మానసిక ఉల్లాసాన్ని పెంచడంలో సహాయపడుతుంది. వర్షపు నీరు తాకడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది. వేడి వాతావరణం నుంచి ఉపశమనం లభించి తాజాగా ఉన్న భావన కలుగుతుంది. ఎండాకాలంలో చెమట కారణంగా వచ్చే కొన్ని చర్మ అసౌకర్యాల నుంచి చల్లని వర్షపు నీరు తాత్కాలిక ఉపశమనం ఇవ్వవచ్చు.

# పాలకూర ఆకుల వెనుక డేంజర్ సీక్రెట్...



ప్రకృతి మనకు ప్రసాదించిన అత్యంత పోషకవిలువలున్న ఆకుకూరలలో పాలకూర అగ్రస్థానంలో ఉంటుంది. పరిమాణంలో చిన్నదైనప్పటికీ, ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం అపారమైనవి. అందుకే వైద్యులు సైతం రోజువారీ ఆహారంలో పాలకూరను చేర్చుకోవాలని సూచిస్తుంటారు. మన శరీరానికి అవసరమైన ఐరన్, పీచుపదార్థం, విటమిన్ ఎ, సి వంటి కీలక పోషకాలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. దీనివల్ల ప్రజలు నిత్యం పప్పు, కర్రీస్, పరాటాలు, సూప్‌లు, సలాడ్‌లు, జ్యూస్‌ల రూపంలో పాలకూరను విరివిగా ఉపయోగిస్తుంటారు. పోషకాల గని అయిన పాలకూరను వంటల్లో ఉపయోగించే ముందు సరిగ్గా శుభ్రం చేసుకోకపోతే మాత్రం ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పాలకూర ఆకులపై మట్టి, దుమ్ముతో పాటు కంటికి కనిపించని చిన్న చిన్న పురుగులు, బ్యాక్టీరియా చేరే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సరిగ్గా కడగని ఆకుకూరలను తినడం వల్ల అనేక రకాల ఇన్ఫెక్షన్లు, కడుపు సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. అందుకే వీటిని వండడానికి లేదా తినడానికి ముందు శుభ్రమైన పద్ధతుల్లో కడగడం చాలా ముఖ్యం. పాలకూరను క్లీన్ చేయడానికి ఒక సులభమైన మార్గం ఉంది. ముందుగా ఒక పెద్ద గిన్నెలో చల్లటి నీటిని నింపుకుని, అందులో పాలకూర ఆకులను వేసి మెల్లగా కదిలించాలి. ఇలా చేయడం వల్ల ఆకులపై పేరుకుపోయిన మట్టి లూజ్ అయి కిందకు రాలిపోతుంది. ఆ తర్వాత ప్రతి ఆకును విడివిడిగా పారుతున్న నీటి కింద ఉంచి కడగాలి. దీనివల్ల ఆకులకు పట్టుకుని ఉన్న మిగిలిన దుమ్ము, సూక్ష్మక్రిములు పూర్తిగా తొలగిపోతాయి. కేవలం కడగడమే కాకుండా కడిగిన తర్వాత పాటించాల్సిన జాగ్రత్తలు కూడా అంతే ముఖ్యం. నీటి నుండి తీసిన పాలకూర ఆకులను ఒక శుభ్రమైన గుడ్డతో లేదా పేపర్ టవల్‌తో మెల్లగా తడి ఆరేలా తుడవాలి. గట్టిగా ఒత్తిడి పెడితే ఆకులు దెబ్బతినే ప్రమాదం ఉంది. ముఖ్యంగా కొన్ని ఆకులు వంగి లేదా ముడుచుకుని ఉంటాయి. అటువంటి ఆకుల మడతలలో మురికి, చిన్న కీటకాలు చిక్కుకుపోయే అవకాశం ఎక్కువ కాబట్టి కడిగేటప్పుడు ప్రతి మూలనూ నిశితంగా పరిశీలించి శుభ్రం చేయాలి. పాలకూరను నిల్వ చేసే విషయంలో చాలామంది చేసే పొరపాటు.. మార్కెట్ నుండి తెచ్చిన వెంటనే కడిగి ఫ్రిజ్‌లో పెట్టడం. కానీ అలా చేయడం వల్ల అధిక తేమ కారణంగా ఆకులు త్వరగా కుళ్లిపోయి పాడవుతాయి. కాబట్టి పాలకూరను వండే ముందు మాత్రమే కడగడం ఉత్తమం.

# ఆముదంతో అద్భుత లాభాల.....



మన పూర్వీకులు వంటింట్లోనూ, సౌందర్య సాధనంగానూ ఆముదానికిఎంతో ప్రాధాన్యతనిచ్చేవారు. కాలక్రమేణా మార్కెట్లోకి వచ్చిన రసాయన ఉత్పత్తుల వల్ల దీని వాడకం తగ్గినప్పటికీ, ప్రస్తుత కాలంలో మళ్లీ ఆముదం ప్రాముఖ్యత పెరుగుతోంది. ఆముదంలో ఉండే రిసినోలిక్ యాసిడ్, విటమిన్ ఇ, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు శారీరక ఆరోగ్యానికే కాకుండా, చర్మ, జుట్టు సంరక్షణకు అద్భుతంగా పనిచేస్తాయి. ఒత్తైన, పొడవైన జుట్టు కోసం: జుట్టు రాలడం, చుండ్రు మరియు జుట్టు పలచబడటం వంటి సమస్యలకు ఆముదం అద్భుతమైన పరిష్కారం. ఇది తలలో రక్తప్రసరణను మెరుగుపరిచి వెంట్రుకల కుదుళ్లను బలంగా మారుస్తుంది. కొబ్బరి నూనె లేదా బాదం నూనెతో కొద్దిగా ఆముదాన్ని కలిపి వారానికి రెండుసార్లు తలకు పట్టిస్తే జుట్టు ఒత్తుగా, నల్లగా పెరుగుతుంది.సహజసిద్ధమైన మాయిశ్చరైజర్: పొడి చర్మం ఉన్నవారికి ఆముదం ఒక వరం లాంటిది. ఇది చర్మంలోని తేమను బయటకు పోకుండా లాక్ చేస్తుంది. రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల ఆముదాన్ని ముఖానికి, చేతులకు రాసుకుంటే చర్మం కోమలంగా, కాంతివంతంగా మారుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం: ఆముదానికి సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలు ఉన్నాయి.

# వర్షాకాలంలో పుదీనా తింటే ఇన్ని కష్టాలా..?



వేసవి కాలంలో పుదీనా చట్నీ, జల్జీరా, రైతా, లేదా పుదీనా షర్బత్ లేని ఇల్లు ఉండదు. ప్రజలు దాని చల్లదనాన్ని, సువాసనను రెండింటినీ ఇష్టపడతారు.

కానీ, వర్షాకాలం ప్రారంభం కాగానే, చాలా ఇళ్లలో ఒకే మాట పదేపదే వినిపిస్తుంది. ఇప్పుడు పుదీనా తక్కువగా తినాలని... చాలా మంది ఇది కేవలం అపోహ అని అనుకుంటారు. కానీ, ఆయుర్వేదంలో దీనికి దాని స్వంత కారణాలు ఉన్నాయి. శరీరం అన్ని కాలాల్లోనూ ఒకే విధంగా ప్రవర్తించదు.


వేసవిలో పనిచేసేది వర్షాకాలంలో అదే విధంగా పనిచేయకపోవచ్చు. అందుకే కాలాలు మారేకొద్దీ మీ ఆహారాన్ని మార్చుకోవాలని ఆయుర్వేదం సిఫార్సు చేస్తుంది. ఈ నేపథ్యంలోనే కానీ వర్షాకాలంలో పుదీనాను తీసుకోకపోవడమే మంచిదని ఆయుర్వేద నియమాలు చెబుతున్నాయి. పుదీనా అనగానే మనకు దాని అద్భుతమైన సువాసన, చలువ చేసే గుణం గుర్తుకొస్తాయి. ఎండకాలంలో బాడీని కూల్ చేయడానికి పుదీనా చట్నీ, పుదీనా జ్యూస్ లేదా మోహిటోలను ఎక్కువగా తీసుకుంటాం. అయితే, వేసవిలో అమృతంలా పనిచేసే ఈ పుదీనా, వర్షాకాలం వచ్చేసరికి ఆరోగ్యానికి హాని కలిగించే అవకాశం ఉందని ఆయుర్వేద శాస్త్రం, ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వర్షాకాలంలో పుదీనా తినడం వల్ల కలిగే నష్టాలు, పాటించాల్సిన ఆయుర్వేద నియమాలు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. బ్యాక్టీరియా, కీటకాల ముప్పు: వర్షాకాలంలో వాతావరణంలో తేమ శాతం చాలా ఎక్కువగా ఉంటుంది.

# ఆ స్టార్ హీరో వల్ల నాకు గుర్తింపు వచ్చింది..



యంగ్ హీరోయిన్ శ్రద్ధా దాస్ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ భాషల్లో వైవిధ్యమైన పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు . మరీ ముఖ్యంగా టాలీవుడ్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సరసన 2009లో వచ్చిన 'ఆర్య-2' సినిమాలో నటించి ప్రేక్షకులను మెప్పించారు. ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించినప్పటికీ ఆశించిన స్థాయిలో హిట్లు రాకపోవడంతో ఇక్కడ అవకాశాలు తగ్గాయి. దీంతో ఆమె బాలీవుడ్ వైపు అడుగులు వేశారు. ప్రస్తుతం హిందీలో వరుస ప్రాజెక్టులు చేస్తూ బిజీగా మారిన శ్రద్ధా దాస్, ఇటీవల 'త్రికాల' అనే మైథలాజికల్ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకులను అలరించారు. ఈ నేపథ్యంలో తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రద్ధా దాస్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. అల్లు అర్జున్‌కు ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ఆమె చాలా ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. అల్లు అర్జున్ సినిమాలకు తెలుగులోనే కాకుండా మిగతా భాషల్లో కూడా ఏ రేంజ్‌లో ఆదరణ ఉంటుందో శ్రద్ధా దాస్ గుర్తుచేసుకున్నారు. బన్నీ నటించిన చిత్రాలకు తమిళం, మలయాళంలోకి డబ్ అయినప్పుడు కూడా అక్కడ థియేటర్లు హౌస్‌ఫుల్ అవుతాయని ఆమె చెప్పారు. దక్షిణాదిలోనే కాకుండా, ఉత్తరాదిలో కూడా ఆయన డబ్బింగ్ సినిమాలకు విపరీతమైన క్రేజ్ ఉందని తెలిపారు. అల్లు అర్జున్ చిత్రాల వల్లే తనకు నార్త్ ఇండియాలో కూడా మంచి గుర్తింపు లభించిందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. తనతో కలిసి నటించిన అల్లు అర్జున్.. ప్రస్తుతం భారతదేశంలోనే అత్యంత బిగ్గెస్ట్ స్టార్ ఎదగడం తనకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందని శ్రద్ధా దాస్ పేర్కొన్నారు. బన్నీ స్టార్‌డమ్‌పై శ్రద్ధా దాస్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఇక నిర్మాతగా మారిన ప్రదీప్ రంగనాథన్



కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ వరుస హిట్స్ సాధించి సౌత్ ఇండస్ట్రీలో సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఇక ఇటీవల భారీ అంచనాల మధ్య వచ్చిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమా మాత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. ఈ మూవీ నిర్మాతలకు నష్టాలను మిగల్చడంతో, ప్రదీప్ రంగనాథన్ తన రూట్ మార్చి ఒక సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఎలాగైనా సరే గట్టి హిట్ కొట్టాలనే కసితో ఆయన నటనకు కాస్త బ్రేక్ ఇచ్చి, నిర్మాతగా కొత్త ప్రయాణం షురూ చేసి ఓ వైవిధ్యమైన సినిమాను తెరకెక్కిస్తున్నట్లు గత కొద్ది కాలంగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ కూడా మొదలైనట్లు ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో తాజాగా, ప్రదీప్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తూ సినిమా టైటిల్, ఒక క్రేజీ గ్లింప్స్ వీడియోను రిలీజ్ చేశారు. ప్రదీప్ రంగనాథన్ సొంతంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'అనేవాలా... స్టార్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేయగా ఈ సినిమాకు కథను కూడా ప్రదీప్ స్వయంగా అందించడం విశేషం. ప్రముఖ దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈ సినిమా ద్వారా హీరోగా పరిచయం అవుతున్నారు.

అలాగే సీనియర్ నటి స్వాసిక, కొత్త నటి అనమికా మహి, శివాజీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను ఒకరు కాదు, ఇద్దరు కాదు.. 'ఆల్ఫా యూనిట్' పేరుతో ఉన్న ఆరుగురు దర్శకులు కలిసి డైరెక్ట్ చేయబోతున్నారు. ఇది పూర్తిగా లేడీ ఓరియెంటెడ్ సినిమాగా రూపొందనుందని సమాచారం. అయితే ఇందులో 'ప్రేమలు' బ్యూటీ మమితా బైజు మెయిన్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ప్రదీప్, మమిత కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈసారి వీరిద్దరూ తెరపై జంటగా కాకుండా.. నిర్మాతగా, నటిగా కలిసి వర్క్ చేస్తుండటం విశేషం. మూవీ టీమ్ రిలీజ్ చేసిన స్పెషల్ వీడియో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఇందులో మమితా బైజు చేతిలో కత్తి పట్టుకుని వైల్డ్ లుక్‌లో లేడీ డాన్ లా కనిపించి షాక్ ఇచ్చింది.

# శర్వానంద్ 'జార్జ్ క్రిష్' స్టార్ట్ అయ్యేది అప్పుడే..!



టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో శ్రీనువైట్ల దర్శకత్వంలో ఓ సినిమా కొంతకాలం క్రితమే పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి 'జార్జ్ క్రిష్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని అనిల్ సుంకర నిర్మిస్తున్నారు. పూజా కార్యక్రమాలు పూర్తైనప్పటికీ రెగ్యులర్ షూటింగ్ మాత్రం ఇప్పటివరకు ప్రారంభం కాలేదు.

# నార్నే నితిన్ నయా సినిమా షురూ...



వరుసగా మూడు విజయవంతమైన చిత్రాలలో నటించిన హీరో నార్నే నితిన్ ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. 'జూనియర్' చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన రాధాకృష్ణ రెడ్డితో ఒక యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ కోసం జతకట్టారు. ఈ చిత్రాన్ని కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తుండగా, లోహిత ఎన్.కె క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో నార్నే నితిన్ సరసన అనికా సురేంద్రన్, మేఘా శెట్టి కథా నాయికలుగా నటిస్తున్నారు. ఆదివారం సంప్రదాయ పూజా కార్యక్రమంతో ఈ చిత్రం ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తపు షాట్‌కు నిర్మాత వెంకట్ కె నారాయణ క్లాప్ కొట్టగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ కెమెరాను ఆన్ చేశారు. 'మ్యాడ్' దర్శకుడు కళ్యాణ్ శంకర్ ప్రారంభ షాట్‌కు దర్శకత్వం వహించగా, వెంకట్ కె నారాయణ స్క్రిప్ట్‌ను దర్శకుడు రాధాకృష్ణకు అందజేశారు. రొమాన్స్, కామెడీ, మనసుని హత్తుకునే భావోద్వేగాల కలయికతో బలమైన ఎమోషనల్ అంశాలతో కూడిన కంప్లీట్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందుతోంది అని మేకర్స్ తెలిపారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com